www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 165 | గురువారం 8, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00






# రాష్ట్రాలపై వివక్ష లేదు...

- దేశం అభివృద్ధి చెందినపుడే రాష్ట్రాల అభివృద్ధి
- కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచింది
- తమకు అన్ని రాష్ట్రాలు సమానమే
- రాష్ట్రాల అభివృద్ధికి నిధులు
- ఫెడరలిజానికి.... తమ మద్దతు
- తాను సింఎంగా ఉన్నప్పుడు ఇలాగే పనిచేశా..
- దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా..
- దక్షిణాది రాష్ట్రాలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. ఇవాళ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు ప్రధాని మోదీ. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావా ల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

### ఆ ఘటన బాధ కలిగించింది..

నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా? అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా? నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని స్పష్టం చేశారు ప్రధాని నరేంద్ర మోదీ.

# సీఎం రేవంత్‌రెడ్డితో ఇస్రో చైర్మన్ భేటీ..



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డితో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ ఎస్.సోమనాథ్ భేటీ అయ్యారు. బుధవారం సచివాలయానికి వచ్చిన సోమనాథ్ సీఎంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాత్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్ రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. అంతకు ముందు సచివాలయానికి వచ్చిన ఇస్రో చైర్మన్ కు సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ భేటీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎస్ శాంతికుమారితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇస్రో అధికారులు ఉన్నారు.

## నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగ సభకు లైన్ క్లియర్..



వార్త 2లో

## హెలికాప్టర్ ప్రమాదంలో చిలీ మాజీ అధ్యక్షుడు దుర్మరణం



వార్త 2లో

## బీజేపీకి బాబూ మోహన్ రాజీనామా..



వార్త 2లో

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు నో వర్రీస్...

- అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా
- జీహెచ్ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలం
- కేంద్రాన్ని కలుపుకుని వెళ్తాం...
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జీహెచ్ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు.



వార్త 2లో

# తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించాలి

- రూ. 20 వేల కోట్లు కేటాయించాలి
- రిజర్వేషన్లపై గళమెత్తాలి
- ఎమ్మెల్సీ కవిత

ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను మొదలు పెట్టాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రక్రియ మొదలుపెడితేనే ఆరు నెలల్లో కులగణనను పూర్తి చేయగలరని అన్నారు. కులగణను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



వార్త 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

వార్త 8లో



అరాచక శక్తులపై కఠిన చర్యలు

వివరాలు 2లో

రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదు?: బండి సంజయ్



వివరాలు 2లో

అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి



# నల్లగొండలో బీఆర్ఎస్ బహిరంగ సభకు లైన్ క్లియర్..

## అనుమతినిచ్చిన ఎస్పీ

**నల్లగొండ,అక్షిత ప్రతినిధి :**

ఈనెల 13వ తేదీన నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగసభకు జిల్లా ఎస్పీ చందనా దీప్తి అనుమతినిచ్చారు. కాగా, కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అందులో భాగాంగా సభకు అనుమతి కోరుతూ బుధవారం జిల్లా ఎస్పీ చందన దీప్తిని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి, సభ సమన్వయకర్త రవీంద్ర సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్, మందడి సైదిరెడ్డి రెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు, మెరుగు గోపి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఎస్పీని కలిశారు.

# హెలికాప్టర్ ప్రమాదంలో చిలీ మాజీ అధ్యక్షుడు దుర్మరణం

**చిలీ,అక్షిత ప్రతినిధి :**

మాజీ అధ్యక్షుడు సెబాస్టియన్ పినేరా (74) హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందారు. ఈ విషయాన్ని సెబాస్టియన్ కార్యాల యం ప్రతినిధులు ధ్రువీకరించారు. మంగళవారం సాయంత్రం మరో నలుగురు వ్యక్తులతో కలిసి ఆయన హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుండగా అది కూలిపోయింది. ఈ ప్రమాదంలో పినేరా మృతిచెందగా, మిగతా వారికి తీవ్ర గాయాలయ్యాయి. పినేరా మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చిలీ ఆర్మీ ప్రకటించింది. కన్జర్వేటివ్ పార్టీకి చెందిన పినేరా.. మొదటిసారి 2010 నుంచి 2014 వరకు, రెండోసారి 2018 నుంచి 2023 వరకు చిలీ దేశాధ్యక్షుడిగా పనిచేశారు. బిలియనీర్ అయిన సెబాస్టియన్ పినేరా చిలీలోని అత్యంత ధనికుల్లో ఒకరిగా ఉన్నారు. ఆయన మృతిపట్ల దక్షిణ అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలువురు దేశాధినేతలు సంతాపం వ్యక్తంచేశారు.

# బీజేపీకి బాబూ మోహన్ రాజీనామా..

## తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ ఆవేదన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు బాబూ మోహన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధ వారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కోసం తాను చాలా కష్టపడి పనిచేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్త ంగా ఎన్నికల్లో తిరిగి ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నా రు. పార్టీ నేతలు కొందరు తనను అవమానించారని ఆరోపించారు. ఎప్పటికైనా వరంగల్ ప్రజలకు ఎంపీగా సేవలందించాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపారు. జీవితంలో కచ్చితంగా ఒక్కసారైనా అక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుస్తానని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. మీడియా సమావేశం సందర్భంగా వేరే పార్టీలో చేరతారా..? అని ప్రశ్నించగా.. దానిపై ఇంకా ఆలోచించలేదని బాబూ మోహన్ సమాధానం ఇచ్చారు. కాగా, బాబూమోహన్ వరంగల్ ఎంపీ టికెట్‌ను ఆశించారు. అయితే, అందుకు కమలం పార్టీ నిరాకరించిందని సమాచారం. దీంతో తీవ్ర అసంతృప్తితోనే ఆయన కమలం పార్టీకి గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది.

# తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించాలి

## రూ. 20 వేల కోట్లు కేటాయించాలి

## రిజర్వేషన్లపై గళమెత్తాలి

## ఎమ్మెల్సీ కవిత

**వికారాబాద్,**

ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను మొదలు పెట్టాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రక్రియ మొదలుపెడితేనే ఆరు నెలల్లో కులగణనను పూర్తి చేయగలరని అన్నారు. కులగణను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను 42 శాతానికి పెంచితే స్థానిక సంస్థల్లో దాదాపు 24 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీయే చెప్పిందని గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధన కోసం బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్( సంయుక్తగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బ్రిటిషర్స్ హయాంలో 1931లో చివరి సారి కులగణన జరిగిందని, అప్పుడు 4300 పైగా బీసీ కులాలు ఉన్నాయని తేలిందన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు మాత్రం దేశంలో కేవలం దాదాపు 2400 బీసీ కులాలు ఉన్నాయని అంటున్నాయని, బీసీ కులాల సంఖ్యపైనే స్పష్టత లేక అయోమయ పరిస్థితుల నేపథ్యంలో కులగణన చాలా అవసరమని నొక్కి చెప్పారు.

**రూ. 20 వేల కోట్లు కేటాయించాలి**

అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024–25 బడ్జెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. లేదంటే బీసీలు ఈ ఏడాది రూ. 20 వేల కోట్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేసి సాధించినప్పుడు దళిత సంఘాలు సంతోషించాయని, ఇప్పుడు కూడా పూలే విగ్రహ ప్రతిష్ఠాపన సాధన కోసం అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని అల్టిమేటం జారీ చేశారు. పూలే విగ్రహ సాధన కోసం ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ లో మహాధర్నా నిర్వహించబోతున్నామని, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర వంటి నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

**రిజర్వేషన్లపై గళమెత్తాలి**

2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నాయని లేవనెత్తారు. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కూడా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని చెప్పారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని వివరించారు. వెనుకబడిన వర్గాలు కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడడం లేదని, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ. 26 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ. 5 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక అంశాలపై పోరాటాలు చేసిందని చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, నాయకులు బొల్ల శివశంకర్, ఏల్చల దత్తాత్రయ, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు నో వర్రీస్...

## అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా

## జీహెచ్ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలం

## కేంద్రాన్ని కలుపుకుని వెళ్తాం...

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జీహెచ్ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వచ్చే సమ్మర్‌లో నీటి ఎద్దడికి ఎలాంటి సమస్య లేదన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామని చెప్పారు. జీహెచ్ఎ ంసీలో రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక పాలసీతో ముందుకు వెళ్ళబోతున్నామన్నారు. మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు.

**కేంద్రాన్ని కలుపుకుని వెళ్తాం...**

అర్బన్ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం తీసుకునే ఆలోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు ఎలాంటి విభేధాలు లేవని... అభివృద్ధిలో కేంద్రాన్ని కలుపుకొని వెళ్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై రోజూ వారీగా సమీక్షలు ఉంటాయని... సమస్యలపై రిపోర్ట్ తయారీ ఉంటుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సూచన చేశామన్నారు. అప్పులు – ఆస్తులు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం తరహాలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. జీహెచఎంసీ సమస్యలపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించామన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లపై త్వరలోనే ప్రభుత్వం పాలసీ ప్రకటన చేస్తుందన్నారు. జీహెచ్ఎంసీ త్రాగునీటి అంశంలో రాజకీయ అపోహలు మాత్రమే అని... ఎలాంటి సమస్యలు లేవన్నారు. వచ్చే సమ్మర్‌లో సిటీలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాదన్నారు. అధికారుల సమన్వయం కోసం ప్రత్యేకంగా ఓఎస్‌డీని నియమిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం...

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి...

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, పై బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి వ్యాఖ్యలు%శ్రీ% చేసిన బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలి, ఇలాంటి ఘటనలు కాంగ్రెస్ కార్యకర్తలు, మళ్లీ చేస్తే చూస్తూ ఊరుకోరని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్టేట్ కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి, ఈదులకంటి వెంకటరెడ్డి,జ్యోతి భాస్కర్, అల్వాల ఎల్లయ్య, జంగిలి స్వామి, ఇమ్మడి రాజేష్ కన్నా, దాచేపల్లి నర్సింగరావు.దాచేపల్లి రాజయ్య.తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ నకిరేకల్ పర్యటనను అడ్డుకుంటాం ...ఎన్ ఎస్ యుఐ

**నకిరేకల్, అక్షిత ప్రతినిధి :**



ఫిబ్రవరి 13న నల్లగొండలో కృష్ణానది జలాల వాటపై జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులను అప్పజెప్పిందని అబద్ధపు ప్రచారం చేయడం కోసం లోక్ సభ ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహించడం మోసపూరిత సభ అని ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు కొమరబోయినా సైదులు యాదవ్ హెచ్చరించారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాల్క సుమన్ నియోజకవర్గంలో రావడానికి మేము వ్యతిరేకిస్తున్నాం. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పిన తర్వాతే నియోజకవర్గంలో అడుగు పెట్టాలని వారు హెచ్చరించారు. నువ్వు విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా ఉండి ఎంతోమంది విద్యార్థి నాయకులకు నియోజకవర్గంలో రాజకీయ ప్రస్థానం కల్పించినావో తెలియజేయాలి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం ఉద్యమం చేసిన ప్రస్తుతం ఎమ్మెల్యే వేముల వీరేశం 2023లో సారసత్రిక ఎన్నికల్లో పార్టీ టికెట్ ఎందుకు ఇవ్వలేదో తెలంగాణ ఉద్యమ ద్రోహి టికెట్ ఎందుకు ఇచ్చారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేయాలి అని అన్నారు .గతంలో మీ ప్రభుత్వంలో నల్లగొండ జిల్లా ప్రజలకు సాగునీరు త్రాగునీరు కోసం శ్రీశైలం సొరంగం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులకు ఎందుకు పూర్తి చేయలేదో ఈ జిల్లా ప్రజలకు తెలియజేయాలని కృష్ణానది జలాల యాజమాన్యం బోర్డు 2014 ఏర్పాటు చేసింది మీ గత ప్రభుత్వమే కదా 2015లో ద్వారా కృష్ణ నది జలాలు 811. టీఎంసీ ఆంధ్రప్రదేశ్ కు పునర్విభజన చట్టం ప్రకారం 512.టీఎంసీ ఆంధ్రప్రదేశ్ కి 299.టీఎంసీ తెలంగాణకి అని నిర్ణయించారు. మీరు చేసిన ఒప్పందం తీర్మానం ఎంతవరకు అమలు చేశారో జిల్లా ప్రజలకు తెలియజేయాలని కృష్ణానది జలాలను ఆంధ్ర రాష్ట్ర నాగార్జునసాగర్ జలాశయంలో డెడ్ స్టోరేజీలో ఉన్న వాటాను అక్రమంగా అమ్ముకున్న విషయం జిల్లా ప్రజలకి తెలుసని లోక్ సభ ఎన్నికల సమయంలో నల్లగొండ జిల్లా ప్రజలకి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడం తప్ప బహిరంగ సభ వల్ల ప్రయోజనం లేదని వాపోయారు బాల్క సుమన్ నువ్వు ఒక బ్రోకర్ నిన్ను నియోజకవర్గంలో అడుగడుగునా అడ్డుకుంటా అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్, జిల్లా నాయకులు పృథ్వి, భీమనపల్లి సతీష్, మంద వంశీ, పెన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి వేముల సతీష్, బాబు గుత్తా నవీన్ రెడ్డి విక్రమ్, మురళి,బింగి మహేష్,ఉదయ్, బన్నీ, నీరజ్ శ్రీకాంత్, ప్రవీణ్ సందీప్, శ్రీకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**కొదాడ అక్షిత ప్రతినిది**



కోదాడ పట్టణంలో ఆరోగ్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చత్రు నాయక్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ కు వినతి పత్రం అందజేశారు. ఆరోగ్య మిత్రాలు పూట గడవని స్థితిలో ఉన్నారని ఆరోగ్య మిత్ర లకు వేతనాలు పెంచి రెగ్యులర్ చేయాలని వినతి పత్రంలో పేర్కొనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర నాయకులు మండవ వెంకటేశ్వర్లు ,వెంకటలక్ష్మి, మమత,రాజేశ్వరి, రాధా, రమణ , ఆరోగ్య మిత్రులు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



అగ్రశ్రేణి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్ హల్ లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశం జనగామ శాసనసభ్యులు డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , పాలకుర్తి మాజీ శాసనసభ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ,జనగామ మాజీ శాసనసభ్యులు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ బోడకుంటీ వెంకటేశ్వర్లు, జడ్పి వైస్ చైర్ పర్సన్గరగబోయిన భాగ్యలక్ష్మి మరియు మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీ లు, జెడ్పిటీసీ లు, పిఎసిఎస్ చైర్మన్లు, ఎంపీటీసీ లు, రైతు బంధు సమితి కోఆర్డినటర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, సోషల్ మీడియా సభ్యులు మరియు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ

# అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. రూ. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మల్టీ లెవల్ పార్కింగ్, విశ్రాంతి గదులు, రూఫ్ టాప్ రైల్వే ట్రాప్ ప్లాట్ ఫారమ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చాలా తక్కువ సమయంలో వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ తరహాలో కొత్త స్టేషన్ రూపుదిద్దుకుంటుందని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నారన్నారు. 2025 నవంబర్ నాటికి పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, అది కూడా త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే ఆ ప్రాంతాల దగ్గర కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ 22 లిఫ్టులు 30కి పైగా ఎస్కలేటర్లు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి రావడానికి బయటికి వెళ్ళడానికి గగనతలం నుండే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందన్నారు.

# రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదు?: బండి సంజయ్

**కరీంనగర్,అక్షిత ప్రతినిధి :**

బీజేపీ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు రాకముందే ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే.. పథకాలు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాల అమలులో కొర్రీలు పెట్టకూడదన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గాలు చేసిందని.. ప్రజలను మోసం చేసిందని..కాంగ్రెస్ గత ప్రభుత్వంలా చేయొద్దని బండి సంజయ్ సూచించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌పై బండి సంజయ్ మండిపడ్డారు. భాష పట్ల నేతలు హద్దుల్లో ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు హద్దు మీరుతున్నారని, సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అహంకారం బయటకు వస్తోందని, సీఎం కుర్చీకి గౌరవం ఇవ్వాలని, ముఖ్యమంత్రినే చెప్పుతో కొడతా అనడం కరెక్ట్ కాదని బండి సంజయ్ అన్నారు.

## అరాచకశక్తులపై కఠిన చర్యలు

**– రౌడీషీటర్లకు నగర సీపీ హెచ్చరిక**

**హైదరాబాద్ సిటీ,అక్షిత ప్రతినిధి :**

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అరాచకశక్తులపై కఠినచర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. నగరంలో అల్లరిమూకలు, కేడీలు, రౌడీషీటర్లు ఇబ్బందులు సృష్టించినా, గొడవలు, కొట్లాటలకు దిగినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ మేరకు ఐదుగురు రౌడీషీటర్లపై నమోదైన కేసుల్లో 107 సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చి ముద్దాయిలను జిల్లా అదనపు మేజిస్ట్రేట్ హోదాలో సీపీ విచారించారు. బంజారాహిల్స్‌కు చెందిన రౌడీషీటర్లు సయ్యద్ మాజీద్ అలియాస్ డాక్టర్ వర్గంతో పాటు, మహ్మద్ అలియాస్ పీటర్ అలియాస్ టార్జాన్, మీర్జా హరూన్ బేగ్‌తో పాటు, ఆసిఫనగర్ రౌడీషీటర్ సయ్యద్ ఐజాజ్ అలియాస్ గోలి, మాసబ్‌ట్యాంక్ రౌడీషీటర్ సయ్యద్ సాదిక్‌లను సీపీ మంగళవారం విచారించారు. పద్ధతి మార్చుకోకపోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత నాది

## -మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్






**వరంగల్,అక్షిత బ్యూరో :**

38 వ డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ ఆధ్వర్యంలో లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు కార్యకర్తలే నా బలం, కార్యకర్తలకు ఎం చిన్న హాని జరిగిన ఊరుకునేది లేదు ఎంతటికైనా కొట్లాడటానికి సిద్ధం,వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నా గుండెల్లో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది,నా ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్ట పడ్డారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు నా జీవితం మొత్తం రుణపడి ఉంటాను.పార్టీ కి కార్యకర్తలే పునాదులు లాంటి వారు మరియు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది,బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్ము లాంటి వాళ్లు,కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రతి నిమిషం అందుబాటలో ఉంటాము,అంతేకాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుమస్తాల సంఘము అధ్యక్షుడు ఇనుముల మల్లేశం, కార్మికుల సంఘము అధ్యక్షుడు యాకయ్య, స్రవంతి,ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల హెచ్చరికలు కళ్ళు మూసుకుంటున్న ప్రభుత్వ యంత్రాంగం

### అధికారుల మౌనంపై అధికారులకు పిర్యాదు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

శేరిలింగంపల్లి మండల పరిధిలో ని గంగారం పెద్ద చెరువును అన్నివైపుల నుండి ఆక్రమణకు గురి కావడం, ఆక్రమణ దారుల హెచ్చరిక నోటీసులపై అధికారుల మౌనంపై, కాపాడవలసిన ప్రభుత్వ యంత్రాంగం దర్యాప్తు చేపట్టి చెరువు రక్షణకై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ తొ పాటు చందానగర్ సర్కిల్ అధికారులకు పిర్యాదు చేశాడు. అభివృద్ధి పేరు మీద చుక్క నీరు లేకుండా చేసి 8 ఏండ్లు దాటిపోయిందని, ఓవైపు అభివృద్ధి పనుల తాత్సారంతో చుక్కనీరు లేకపోగా పెద్ద పెద్ద సంస్థల నిర్మాణాలు చెరువును ఆక్రమిస్తూ వాటి డ్రైనేజీని సైతం చెరువులోకి వదలుతూ 'లేక్ బ్రీజ్' ల పేరుతో కోట్లలో వ్యాపారాలు చేసుకుంటున్నాయని పిర్యాదు లో పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు కళ్లు మూసుకొని చెరువుల్లోనే అనుమతులు ఇచ్చి, రెవెన్యూ వాళ్లు చెరువు అని లేఖలు రాసి ఇద్దరూ కలిసి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి చెరువులో నిర్మాణాలు జరుగుతుంటే చూస్తూ మిన్నకుండి పోయారని తెలిపారు. జీహెచ్ఎంసీ సర్కిల్ 21, శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం అధికారుల వైఫల్యాన్ని నిరూపించడానికి 'జనం కోసం' సిద్ధంగా ఉందని, ఉన్నతస్థాయి అధికారి ద్వారా దర్యాప్తు జరిపించాలని, నిజాన్ని నిరూపిస్తామన్నారు. రెండుసార్లు కూల్చివేస్తే తిరిగి గుడిసె వేసి చెరువులోనే హెచ్చరిక బోర్డు పెట్టడం విచిత్రం. చెరువు కబ్జాను వెంటనే తొలగించి, గంగారం పెద్ద చెరువును పునరుద్ధరించాలని 'జనం కోసం'డిమాండ్ చేస్తు%శీ% దన్నారు.

# అగ్రం పహాడ్ జాతరకు సిపిని ఆహ్వానించిన పూజారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆత్మకూరు మండలం అగ్రంపాడు లో నిర్వహించబడే సమ్మక్క సారక్క జాతరకు విచ్చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆలయ పూజారులు,అధికారులు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లతోపాటు జాతరకు సంబంధించిన పోలీస్ బందోబస్తు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీసు మరియు ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ వాళ్ళని దర్శించుకునే భక్తులకు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్ల పై దృష్టి సారించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ ఆహ్వానించిన వారిలో ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ రవి రాజ్, ఆలయ అధికారి శేషగిరి, పూజారులు సాంబశివ రావు, వెంకన్న, సారంగపాణి,భాస్కర్, విశ్వనాథ్, స్థానిక నాయకులు రమేష్, స్వామి పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసీపీ అన్నారు.బుధవారం మట్టేవాడ పోలీస స్టేషన్ పరిధిలోని లాల్ బహదూర్ కళాశాలలో నిర్వహించిన " సైబర్ జాగ్రోక్త దివాస్" కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, సైబర్ చట్టాలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈ. ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సైబర్ క్రైమ్, ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు - ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల,ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు.మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు.వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎల్. బి కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### - ప్రభుత్వం విద్యార్థినులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఇవ్వాలి

### బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



భువనగిరి పట్టణంలో దారుణం జరిగింది.పట్టణంలోని బీచ్ మహిళ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కోడి భవ్య (15) గాదె వైష్ణవి(15) అనే ఇద్దరు విద్యార్థినులు హాస్టల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ సాయి కృప డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్సీ హాస్టల్ లో ఈ ఘటన చోటు చేసుకుందని విద్యార్థినులను కౌన్సెలింగ్ పేరుతో పి ఈ టి, వార్డెన్, ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేసినారని అన్నారు. కనీసం విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియజేయలేదని ఈ ఘటన వారం రోజులుగా జరుగుతున్నప్పటికీ పై అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లలేదని అన్నారు. కౌన్సిలింగ్ పేరుతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యారని అన్నారు.జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించకపోవడం కనీసం కుటుంబాలను పరామర్శించకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కుటుంబాలను పూర్తిగా ఆదుకుని ఎక్స్గ్రేషియా చెల్లించాలని అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# యానిమల్ కేర్ సెంటర్ ను సందర్శించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి....**

శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో గల యానిమల్ కేర్ సెంటర్ ను సందర్శించి వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియ గురించి మరియు యానిమల్ కేర్ సెంటర్ విధి విధానాల గురించి సిబ్బంది తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ యానిమల్ కేర్ సెంటర్ లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని వేరువేరు కెనాల్స్ లో పెట్టి నాలుగైదు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచి వదిలిపెడుతున్నారని అన్నారు. యానిమాల్ కేర్ సెంటర్ ను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. అలాగే ఇటీవల వీధి కుక్కల వల్ల జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, యానిమల్ కేర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో అనధికార నిర్మాణాల తొలగింపు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 2వ డివిజన్ గుండ్ల సింగారం ప్రాంతం లో అనధికారికంగా నిర్మించిన మొదటి, రెండవ అంతస్తు భవన కట్టడాలను బల్దియా పట్టణ ప్రణాళిక అధికారులచే బుధవారం తొలగించడం జరిగింది. టీఎస్బిపాస్ లో అనుమతి పొంది నిర్మాణాలను ఎలాంటి డివియేషన్ లేకుండా మంజూరైన ప్లాన్ ప్రకారం నిర్మించుకోవాలని అన్నారు. అనుమతి లేకుండా అనధికారికంగా కట్టడాలు, స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే వాటిని కూల్చడంతో పాటు మునిసిపల్ ఆక్ట్ ననుసరించి కఠిన చర్యలు తీసుకోని, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. బల్దియా ఏసీపి ఖలీల్ నేతృత్వంలో జరిగిన కూల్చివేతలలో పట్టణ ప్రణాళిక, పోలీసు అధికారులు,. డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాలాజి గ్రాండ్ నందు తెలంగాణ స్పైస్ హొటల్ ప్రారంభం

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలో ఎంజి రోడ్ నందు ప్రసిద్ధి చెందిన బాలాజి గ్రాండ్ హొటల్ నందు భోజన ప్రియుల కోసం ఆధునిక హంగులతో , నూతనంగా నిర్మించిన తెలంగాణ స్పైస్ హొటల్ ను బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా హొటల్ యజమానులు గుండా నవీన్, గుండా శ్రవణ్, గుండా వంశిలు మాట్లాడుతూగత 15 సంవత్సరాల నుండి సూర్యాపేట పట్టణంలో కస్టమర్ ల ఆదరణ పొందిన బాలాజి గ్రాండ్ హొటల్ నందు రుచికరమైన వివిధ రకాల బిర్యానీ మరియు తెలంగాణ రుచులను అందించడానికి నూతనంగా నిర్మించిన తెలంగాణ స్పైస్ రెస్టారెంట్ ను ఎప్పటిలాగానే కస్టమర్ లు ఆదరించాలని అన్నారు.



# పకడ్బందీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి...!

### ప్రజా పాలన మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తుల వివరాలు నమోదు చేయాలి....!!

### జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య....!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



బుధవారం రోజు నుండి ప్రారంభమైన పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య లింగాల ఘణపురం మండలం, నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య వారోత్సవాల గ్రామసభను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామస్థాయిలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ఈ రోజు నుండి ఫిబ్రవరి 14 వరకు (7) రోజుల కార్యక్రమాలను గ్రామస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు



నుండి జిల్లాలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా గుర్తించి ప్రత్యేక పారిశుధ్యం కార్యాచరణ అమలు చేయడం కోసం అని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు, త్రాగునీరు సరఫరా,విద్యుత్, తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు,ఏడు రోజుల కార్యచరణ ప్రకారము విధులు నిర్వహించాలని ప్రత్యేక అధికారులను, సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ద్వారా పనులు చేస్తున్న సిబ్బందికి నగదు చెల్లింపులకు కేవైసీ అప్డేట్ చేసుకొవలన్నారు, ఈ విషయంలో సంబంధిత పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ ప్రత్యేక అధికారి కే.ఆర్ లత, గ్రామ కార్యదర్శి సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు..



# నన్ను నమ్ముకున్న నా కార్యకర్తల కోసం నిరంతరం పని చేస్తా - మాజీ ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**


22 వ డివిజన్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు నా పార్టీ కార్యకర్తలు నా కోసం పనిచేస్తా, మీరు పడ్డా కష్టానికి చేతులు జోడించి నమస్కరిస్తున్న, నా చివరి శ్వాస వరకు నన్ను నమ్ముకున్న కార్యకర్తలు కోసం ఎంతటికైనా కొట్లాడటానికి సిద్ధం,వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నా గుండెల్లో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది,నా ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్ట పడ్డారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు నా జీవితం మొత్తం రుణపడి ఉంటాను.పార్టీ కి కార్యకర్తలే పునాదులు లాంటి వారు మరియు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది,బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్ము లాంటి వాళ్లు,కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రతి నిమిషం అందుబాటలో ఉంటాము,అంతేకాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ఇంచార్జి మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి ,ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు,యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# జిడిపి లెక్కలు దాచిపెడుతున్నది ఏమిటి ?




దేశంలో రెండు తరగతుల ప్రజల మధ్య అంతరాలు ఇంత కొట్టవచ్చినట్టుగా తీవ్రంగా పెరుగుతూన్న నేపథ్యంలో జిడిపి అనే ఒకే ఒక కొలబద్ద, సర్వరోగ నివారిణి మందు లాగా, దేశ పురోగతికి ప్రాతిపదికగా పరిగణించడం అంటే వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి ఉపయోగించే సాధనంగా జిడిపిని ఉపయోగించడమే ఔతుంది. ఈ జిడిపి లెక్కలు కప్పిపుచ్చుతున్నది కేవలం పెరుగుతున్న ఆర్థిక అసమానతలను మాత్రమే కాదు. నయా ఉదారవాద విధానాల పెత్తనంలో సమాజంలో పెరుగుతున్న అంతరాల రూపంలో సామ్రాజ్యవాదం ఆధిపత్యాన్ని మనపై చెలాయిస్తున్న తీరును కూడా కప్పిపుచ్చుతోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే సామ్రాజ్యవాద దోపిడీని కప్పిపుచ్చే సాధనంగా జిడిపి లెక్కలు ఉన్నాయి.స్థూల దేశీయోత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) లేదా జిడిపి అనే భావనతో, దానిని లెక్కించే పద్ధతితో చాలా సమస్యలు ముడిపడి వున్నాయి. సేవా రంగాన్ని కూడా లెక్కలోకి తీసుకోవడం అనే పద్ధతిని ఆడమ్ స్మిత్ ఉండి వుంటే మాత్రం తప్పకుండా వ్యతిరేకించేవాడు. సేవారంగంలో పని చేసేవారు అదనంగా ఉత్పత్తి చేసే సరుకులు ఏమీ ఉండవు అన్న భావన ప్రాతిపదికన అతని వ్యతిరేకత ఉంటుంది. గతంలో సోషలిస్టు దేశాలుగా ఉన్నప్పుడు సోవియట్ యూనియన్‌లో, తక్కిన తూర్పు యూరప్ దేశాలలో జిడిపి అని కాకుండా, స్థూల పాదార్థిక ఉత్పత్తి (గ్రాస్ మెటీరియల్ ప్రొడక్ట్)ని లెక్కించేవారు. అందులో సేవారంగం లెక్కలోకి వచ్చేది కాదు.ఒకవేళ సేవా రంగాన్ని కూడా కలిపి జిడిపి ని లెక్కించాలనుకున్నా, ఆ సేవా రంగం ద్వారా జరిగే పని విలువని (ఔట్‌పుట్) లెక్కించడం ఎలా అన్నది కూడా ఒక సమస్యే. ఏది "సేవ చేయడం" కింద వస్తుంది అన్నది ప్రశ్న. సేవలు అందించడానికి (రవాణా లేదా టెలిఫోన్ సేవ), సొమ్మును ఒకరి ఖాతా నుండి మరొకరి ఖాతాకు బదిలీ చేయడానికి మధ్య తేడాను చూడాలా ? వద్దా ? అన్నది సమస్య. ఒక సంగీత కచేరీని ఆస్వాదించిన వారు తద్వారా కొంత సంతృప్తిని పొందుతారు. దానికి ప్రతిఫలం చెల్లించడం అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రతిఫలాన్ని చెల్లించే లావాదేవీని నిర్వహించడాన్ని కూడా లెక్కలోకి తీసుకోగలమా? ఇటువంటి అవగాహన తో ముడిపడిన సమస్యలతోబాటు చిన్న స్థాయి ఉత్పత్తి రంగంలో నమ్మకమైన, క్రమబద్ధమైన గణాంకాలు సకాలంలో లభించే పరిస్థితి లేదు. దానివలన కూడా జిడిపి లెక్కలు వేయడం సమస్య ఔతుంది. మన దేశంలో చాలా మంది ఆర్థికవేత్తలు మన జిడిపి వృద్ధి రేటు లెక్కలు వాస్తవ వృద్ధి కన్నా చాలా ఎక్కువ చూపిస్తున్నాయని భావిస్తున్నారు. జిడిపి వృద్ధి బాగుంటే దేశం సుభిక్షంగా ఉన్నట్టే అని అనుకోలేం. ఎందుకంటే పెరిగిన సంపదను పంపిణీ చేయడంలో అసమానతలు చోటు చేసుకోవచ్చు. సామ్రాజ్యవాదం వ్యవహరించే తీరు కారణంగా ఒకానొక మూడవ ప్రపంచ దేశంలో నిట్ట నిలువుగా అంతరాలు ఏర్పడతాయి. దాని వలన ఆ దేశపు ఆర్థిక పురోగతిని కొలవడానికి జిడిపి ఏ మాత్రమూ ఉపయోగపడదు. వాస్తవానికి జిడిపి దేశంలో ఏర్పడిన అంతరాలను దాచిపెట్టడానికి తోడ్పడుతుంది.

ప్రస్తుత కాలంలో మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ మీద సామ్రాజ్యవాదం రెండు విభిన్న రకాల ప్రభావాలను కలిగిస్తుంది. ఎక్కువ మూడవ ప్రపంచ దేశాలు ఉష్ణ మండల ప్రాంతాలలో ఉన్నాయి. అక్కడ మాత్రమే పండే వివిధ రకాల పంటలు (ఖనిజాలు ఎటుతిరిగీ కావాలి) పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలకు అవసరం. పెట్టుబడిదారీ విధానానికి పుట్టిల్లు అయిన శీతల దేశాలు మంచుతో స్తంభించిపోయివున్న రుతువులలో సైతం ఉష్ణ మండల ప్రదేశాలలో భూమి మీద చాలా పంటలు పండుతాయి. ఆ విధంగా గోధుమ, మొక్కజొన్న మినహా తక్కిన అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులూ ఈ పారిశ్రామిక, సంపన్న దేశాలకు కావాలి. ఐతే ఉష్ణ మండలాలలో వ్యవసాయానికి పనికొచ్చే భూమి విస్తీర్ణం పరిమితంగా ఉంటుంది. అటువంటప్పుడు ఇతర దేశాలకు ఎగుమతులు కూడా చేయడానికి తగినంత పంటలు పండించాలంటే ఆ భూమి దిగుబడి సామర్థ్యాన్ని పెంచాలి. సాగునీటి సదుపాయం కల్పించాలి. నీటి ప్రాజెక్టులను నిర్మించాలంటే అందుకు ప్రభుత్వాలే పూనుకోవాలి. కాని నయా ఉదారవాద విధానాలు ప్రభుత్వం ఈ విధంగా ప్రాజెక్టుల నిర్మాణాల ద్వారా జోక్యం చేసుకోడానికి అనుమతించదు. ఆ కారణంగా ఆ ఉష్ణ మండల దేశాలలో భూమి మీద దిగుబడిని పెంపొందించే కార్యక్రమాలు అవసరమైన స్థాయిలో ముందుకు సాగడం లేదు. ఈ పరిస్థితిలో సంపన్న పెట్టుబడిదారీ దేశాల అవసరాలు తీరడానికి ఆ మూడవ ప్రపంచ దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ఎలా ? ఇందుకోసం దేశీయంగా ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించడమే మార్గంగా నయా ఉదారవాదం ఎంచుకుంది. అందుకోసం అది మూడవ ప్రపంచ దేశాలలోని అధిక సంఖ్యాకుల ఆదాయాలను కుదించే విధంగా షరతులను విధిస్తుంది. ఆదాయాలు తగ్గిపోవడంతో మూడవ ప్రపంచ దేశాల ప్రజల ఆహార వినియోగం, వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం తగ్గిపోతుంది.ఆ పరిస్థితుల్లో మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలో అంతవరకూ ఉండే నియంత్రణలన్నింటినీ సడలించి నిత్యా వసర వ్యవసాయోత్పత్తుల ఎగమతులు ఏ ఆంక్షలూ లేకుండా జరిగేలా చేయడం నయా ఉదారవాద వ్యవస్థ నిర్వహించే ముఖ్యమైన పనుల్లో ఒకటి. ఆ ఎగుమతులు సాఫీగా జరిగిపోతూ వుండడానికి వీలుగా మూడవ ప్రపంచ దేశాలలో ఆ ఉత్పత్తులకు ఉండే డిమాండ్‌ను కుదించివేయడంతోబాటు ఏ యే పంటలు పండించాలన్న విషయాన్ని ఆ యా రైతుల ఇష్టాలతోగాని, దేశపు అవసరాలతోగాని నిమిత్తం లేకుండా కేవలం "మార్కెట్" అవసరాలే నిర్ణయిస్తాయి. ఇక్కడ మార్కెట్ అంటే సంపన్న పెట్టుబడిదారీ దేశాల కొనుగోలుశక్తి అని గ్రహించాలి. ఆ సంపన్న పశ్చిమ దేశాలకు అనుకూలంగా ఉండేలా మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు అంతవరకూ తమ దేశ రైతులకు అందిస్తున్న మద్దతు ధరలను ఉపసంహరించుకునేలా నయా ఉదారవాదం వత్తిడి చేస్తుంది. దానితోబాటు ప్రజా పంపిణీ కోసం ఆహార ధాన్యాలను నిలవ చేయడాన్ని వ్యతిరేకిస్తుంది. ఎగుమతి సుంకాలను పూర్తిగా రద్దు చేసేలా, అంతర్జాతీయ ధరలకు సమానంగా ధరలు ఉండేలా, ఎగుమతి చేసే ఉత్పత్తుల పరిమాణం మీద ఎటువంటి ఆంక్షలూ లేకుండా ఉండేలా చూస్తుంది.

# మన ఫార్మాకు మరో దెబ్బ!

ఆంధ్రప్రదేశ్‌లో బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు

పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అడుగులు

హైదరాబాద్ ఫార్మాసిటీపై వీడని సందిగ్ధత

ఇన్వెస్ట్‌మెంట్లు పొరుగు రాష్ట్రానికి తరలివెళ్లే అవకాశం

**హైదరాబాద్,**

దేశ ఔషధ రాజధానిగా, లైఫ్‌సైన్సెస్ హబ్‌గా పేరుగాంచిన హైదరాబాద్ కీర్తి రానున్న రోజుల్లో మసకబారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫార్మా, లైఫ్‌సైన్సెస్ పెట్టుబడుల విషయంలో ఇప్పటికే ఉత్తరప్రదేశ్ నుంచి తీవ్ర పోటీని ఎదుర్కొంటున్న హైదరాబాద్‌కు తాజాగా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పోటీ మొదలైంది. దీనికితోడు హైదరాబాద్ ఫార్మాసిటీపై రాష్ట్ర ప్రభుత్వం ఎటూ తేల్చకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నది. దీంతో పలు కంపెనీలు యూపీ, ఏపీలో అవకాశాలను అందిపుచ్చుకోవడంపై దృష్టి కేంద్రీకరించాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేస్తుంటే.. తెలంగాంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా 'నిమ్మకు నీరెత్తినట్టు' వ్యవహరిస్తున్నది.

**అనకాపల్లి జిల్లాలో బల్క్‌డ్రగ్ పార్కు**

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు బల్క్‌డ్రగ్ పార్కును మంజూరు చేసిన విషయం విదితమే. దీంతో ఏపీ ప్రభుత్వం రూ.1,235 కోట్లతో అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద 2 వేల ఎకరాల్లో ఈ పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈపీసీ విధానంలో ఈ పార్కు నిర్మాణానికి బిడ్లు ఆహ్వానించింది. దీని ద్వారా రూ.14,340 కోట్ల పెట్టుబడులు రాబట్టడంతోపాటు అందులో ఏర్పాటయ్యే 100కుపైగా ఫార్మా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా 27,360 మందికి ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇప్పటికే ఏపీలో 300కుపైగా ఫార్మా కంపెనీలు ఉన్నాయి. వీటిలో ఏటా రూ.41,500 కోట్ల విలువైన ఉత్పత్తులు జరుగుతున్నాయి.

**ఫార్మా రంగంపై రాష్ట్ర ప్రభుత్వ నిరాసక్తత**

ఫార్మా రంగంపై రేవంత్ సర్కారు ఆసక్తి చూపకపోవడంతో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన 70కిపైగా ఔషధ కంపెనీలు యూపీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం. దీనికితోడు ఏపీలో బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటైతే మన రాష్ట్రంలో ఫార్మా రంగానికి గడ్డు పరిస్థితి తప్పదన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. ఏపీకి ఓడరేవులు కూడా ఉండటం ఆ రాష్ట్రానికి సానుకూల అంశమని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఔషధ రంగానికి బలమైన ఎకోసిస్టం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలపై సందిగ్ధత నెలకొనడంతో పలు ఫార్మా కంపెనీలు ప్రత్యామ్నాయాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నాయి.

**ఎటూ తేల్చని రేవంత్ సర్కారు**

హైదరాబాద్‌లో ఫార్మాసిటీ ఏర్పాటుకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎటూ తేల్చడంలేదు. హైదరాబాద్ శివార్లలో సుమారు 16 వేల ఎకరాల్లో ఫార్మాసిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించిన గత ప్రభుత్వం.. అందులో ఇప్పటికే 13 వేల ఎకరాలు సేకరించింది. దీనికి కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అనుమతులు కూడా రావడంతో పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయించాలని అనేక ఫార్మా కంపెనీలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాయి.

# ఆంక్షలపై పునరాలోచించాలి

ప్రధాని మోదీ, ఆర్బీఐకి స్టార్టప్‌ల లేఖ

పేటీఎం సంక్షోభం

**న్యూఢిల్లీ,**

పేటీఎంకు మద్దతుగా పదికిపైగా స్టార్టప్‌లు కదిలాయి. పేటీఎం అనుబంధ సంస్థ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఇటీవలి ఆంక్షలు సరికాదని, పునరాలోచించాలని కోరుతూ అటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, ఇటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు దాదాపు డజను స్టార్టప్‌ల వ్యవస్థాపకులు లేఖ రాశారు. 'పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ తీసుకున్న చర్యలు, పెట్టిన ఆంక్షలు యావత్తు ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్‌ను కలవరపర్చేలా ఉన్నాయి. దీనిపై ఫిన్‌టెక్ కంపెనీలతో నిర్మాణాత్మక చర్చలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని సదరు లేఖలో స్టార్టప్ ఫౌండర్లు పేర్కొన్నారు. దీనిపై అంతా సంతకాలు కూడా చేశారు. వీరిలో రాజేశ్ మ్యాగో (మేక్‌మైట్రిప్), మురుగవేల్ జానకిరామన్ (భారత్ మ్యాట్రిమోని), దీపక్ షెనాయ్ (క్యాపిటల్‌మైండ్) తదితరులున్నారు.పేటీఎంపై ఆర్బీఐ తీరు.. భారత్‌కున్న వ్యాపార అనుకూల ముద్రను దెబ్బతీసేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు పనిగట్టుకుని ఆర్బీఐతో గొడవలకు దిగడం సరికాదన్న భావన కూడా స్టార్టప్‌ల్లో కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ లేఖపట్ల ఫిన్‌టెక్ స్టార్టప్‌ల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని తెలుస్తున్నది. నిబంధనల్ని ఉల్లంఘించిందని పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ కొరడా ఝుళిపించిన విషయం తెలిసిందే. ఈ నెల 29 తర్వాత కస్టమర్ ఖాతాలు, డిజిటల్ వ్యాలెట్లలో ఏ రకమైన డిపాజిట్లను అంగీకరించవద్దని ఆంక్షలు పెట్టిన సంగతీ విదితమే. వచ్చే నెల ఆరంభంలో బ్యాంక్ లైసెన్స్‌నూ రద్దు చేస్తారన్న అంచనాలు వినిపిస్తున్నాయి. దీంతో స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో ఒక్కసారిగా ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అంతేగాక పేటీఎం షేర్లపైనా ఈ ప్రభావం కనిపిస్తున్నది. 2 కోట్ల వ్యాపారులు, 30 కోట్ల కస్టమర్లూ అయోమయంలో పడ్డారు. 2009లో పేటీఎంను విజయ్ శేఖర్ శర్మ స్థాపించారు. 2015లో పేటీఎంకు పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ వచ్చింది. 2017 నవంబర్‌లో కార్యకలాపాలు మొదలయ్యాయి.

## అవన్నీ ఊహాగానాలే

పేటీఎం వ్యాలెట్‌ను ముకేశ్ అంబానీ నేతృత్వంలోని జియో ఫైనాన్షియల్ సంస్థ కొనబోతున్నదన్నది ఊహాగానమేనని పేటీఎం కొట్టిపారేసింది. ఈ ప్రచారం నిరాధారమైనదని, సత్యదూరమని అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించి ఏ రకమైన లావాదేవీలు జరుగలేదని స్పష్టం చేసింది. పేటీఎం వ్యాలెట్‌ను కొనేందుకు దాని మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్‌తో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ చర్చలు జరుపుతున్నదని సోమవారం వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం ఇవన్నీ వదంతులేనని పేటీఎం వెల్లడించింది. మరోవైపు జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా అలాంటిదేమీ లేదని సోమవారం రాత్రి పొద్దుపోయాక బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్‌ఈ)కి సమాచారమిచ్చింది. ఈ వ్యవహారంపై బీఎస్‌ఈ వివరణ కోరడంతోనే పైవిధంగా జియో ఫైనాన్షియల్ స్పందించింది. అయితే ఈ ఊహాగానాల మధ్య సోమవారం ట్రేడింగ్‌లో జియో ఫైనాన్షియల్ షేర్ విలువ 14 శాతం పుంజుకొని రూ.289 వద్ద ముగిసింది. ఇక ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం మార్కెట్ విలువ రూ.20,000 కోట్లకుపైగా(దాదాపు 43 శాతం) హరించుకుపోయింది.

## మాట్లాడుతున్నాం:




## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

ప్రస్తుత పరిణామాలపై పేటీఎంతో మాట్లాడుతున్నట్టు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పేమెంట్స్ విభాగం దేశీయ అధిపతి పరాగ్ రావు తెలిపారు. చాలా ఏండ్లుగా పేటీఎం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కలిసి పేమెంట్స్ ఎకోసిస్టమ్‌లో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రావు పైవిధంగా చెప్పుకొచ్చారు. అయితే ఏం జరుగుతున్నదన్నది లోతుగా తమకు తెలియదన్న ఆయన వేచిచూసే ధోరణినే అవలంభిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఇదిలావుంటే సోమవారం జియో ఫైనాన్షియల్‌తోపాటు పేటీఎం వ్యాలెట్‌ను కొనుగోలు చేసే రేసులో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా ఉన్నట్టు వార్తలు వచ్చినట్టు తెలిసిందే.

## ఇతర పేమెంట్ యాప్‌లకు గిరాకీ

పేటీఎం సంక్షోభం నేపథ్యంలో పెద్ద ఎత్తున దాని ప్రత్యర్థి సంస్థల యాప్‌లు డౌన్‌లోడ్ అవుతున్నాయి. పేటీఎం యూజర్లు ఇతర పేమెంట్స్ యాప్‌ల వైపు చూస్తుండటమే ఇందుకు కారణం. దీంతో ఫోన్‌పే, గూగుల్ పే, భీమ్ యూపీఐ యాప్‌లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. కేవలం నాలుగు రోజుల్లో 10 లక్షలకుపైగా డౌన్‌లోడ్స్ జరిగినట్టు మార్కెట్ గణాంకాలనుబట్టి తెలుస్తున్నది. క్రితంతో పోల్చితే ఇది సుమారు 50 శాతం అధికమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## రంగంలోకి ఈడీ, ఎఫ్ఐయూ?

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయూ) ఆరా తీస్తున్నట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ క్రమంలోనే ఆర్బీఐ నుంచి దాని నివేదికను కోరినట్టు మంగళవారం తెలియవచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఉల్లంఘనలు ఏమైనా జరిగాయా? అన్న కోణంలో ఈడీ, ఎఫ్ఐయూలు చూస్తున్నాయి. అయితే తాము ఏ తప్పూ చేయలేదని చెప్తున్న పేటీఎం.. తమపై ఏ రకమైన దర్యాప్తులూ జరగడం లేదని సోమవారం స్పష్టం చేసినది తెలిసిందే. కానీ మంగళవారం ఈ ఇష్యూపై ఈడీ, ఎఫ్ఐయూలు ఆరా తీస్తున్నట్టు రావడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకున్నది.

# వైట్-కాలర్ జాబ్స్ డౌన్

జనవరిలో 11 శాతం తగ్గిన రిక్రూట్‌మెంట్లు




**ముంబై,**

దేశవ్యాప్తంగా వైట్-కాలర్ ఉద్యోగ నియామకాలు తగ్గుముఖం పట్టాయి. ఈ ఏడాది తొలి నెలలో ఈ నియామకాలు 11 శాతం తగ్గినట్లు ఓ నివేదిక వెల్లడించింది. ఏడాది ప్రాతిపదికన జనవరి నెలలో ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు 19 శాతం తగ్గినట్లు, అయినప్పటికీ హెల్త్‌కేర్, ఆతిథ్య, ఎఫ్ఎంసీజీ రంగాల్లో మాత్రం పెరిగినట్లు నౌకరీ జాబ్‌స్పీక్ ఇండెక్స్‌లో వెల్లడించింది. నెలవారి జాబితాలో భాగంగా గత నెలకుగాను విడుదల చేసిన నివేదికలో కృత్రిమ మేధస్సుకు సంబంధించి మెషిన్ లెర్నింగ్ ఇంజినీరింగ్, ఏఐ సైంటిస్ట్ ఉద్యోగ నియామకాలు 46 శాతం, 23 శాతం చొప్పున పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన హెల్త్‌కేర్ రంగంలో ఉద్యోగ కల్పన 7 శాతం అధికమవగా, వీరిలో అడ్మినిస్ట్రేటివ్ రోల్ సిబ్బందికి అధిక డిమాండ్ నెలకొన్నదని పేర్కొంది.%దేశీయ, అంతర్జాతీయ పర్యాటక రంగం అంచనాలకుమించి దూసుకుపోతుండటంతో ఈ రంగంలో ఉద్యోగ నియామకాలు అంతకంతకు పెరుగుతున్నాయని, ముఖ్యంగా గత నెలలోనూ 5 శాతం పెరిగాయని తెలిపింది. ముఖ్యంగా రెస్టారెంట్ మేనేజర్లు, సర్వీసు మేనేజర్లకు బెంగళూరు, ముంబైలలో డిమాండ్ ఎక్కువగా ఉన్నదని పేర్కొంది. మరోవైపు, బీపీవో రంగంలో నియామకాలు 16 శాతం తగ్గగా, బీమా రంగంలోనూ 8 శాతం తగ్గాయని పేర్కొంది. అలాగే విద్య, రిటైల్ రంగంలో కూడా 7 శాతం చొప్పున తగ్గాయి. ఈ సందర్భంగా నౌకరీ.కామ్ చీఫ్ బిజినెస్ అధికారి పవన్ గోయల్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సుతో కూడిన ఉద్యోగాలు పుంజుకోవడం ఐటీ రంగం పూర్తిగా మార్చివేసిందని, హెల్త్‌కేర్, ఆతిథ్య, ఎఫ్ఎంసీజీ విభాగాల్లో నియామక సెంటిమెంట్ ఆశాజనకంగా ఉన్నదన్నారు.

# అప్పుడే 36 డిగ్రీల ఎండ.. ఫిబ్రవరి ఆరంభంలోనే భానుడి ప్రతాపం..!

రాష్ట్రంలో అప్పుడే భానుడు భగ్గుమంటున్నాడు. శీతాకాలం సీజన్ పూర్తిగా ముగియకముందే సూర్యుడు తారెత్తిస్తున్నాడు. హైదరాబాద్‌లో మాడ చుర్రుమనేలా ప్రతాపం చూపుతున్నాడు. నగరంలోమంగళవారం 36.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీఎస్‌డీపీఎస్) గణాంకాల ప్రకా రం.. కాప్రా, సరూర్‌నగర్, చార్మినార్, రాజేంద్రనగర్, మెహదీపట్నం, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్‌తో సహా అనేక ఇతర ప్రాంతాల్లో 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.నిరుటితో పోలిస్తే కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో కూడా గణనీయమైన పెరుగుదల కనిపించింది. కనిష్ఠ ఉష్ణోగ్రత 16.5 డిగ్రీలు ఉండాల్సి ఉండగా..21 డిగ్రీ నమోదైంది.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం నిత్యం పోరాటం చేసేది-టీఎస్ జేఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసేది తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కేంద్రంలో గల టౌన్ హాల్లో నిర్వహించిన నూతన సభ్యత్వాల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.జర్నలిస్టులు ఐకమత్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గండిగుండ్ల రాము ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి గొట్టే నాగరాజు యాదవ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవ సలహాదారులు రామకృష్ణారెడ్డి సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు బరిగెల విజయ్ కుమార్ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు చిలుక సైదులు వర్కింగ్ ప్రెసిడెంట్ పిడమర్తి నాగరాజు గరిడేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి నూతనంగా సభ్యత్వం తీసుకున్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ లో హిందూ స్మశాన వాటిక కబ్జాకు యత్నం.అడ్డుకున్న ఎమ్మెల్యే కార్పొరేటర్.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోగల ఎల్లమ్మబండ అంబెద్కర్ నగర్ హిందు స్మశానవాటికలో కొందరు కబ్జాదారులు చేరి రేకులతో ఫీనిసింగ్ వేసి స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలియడంతో ఎమ్మెల్యే కి ఎప్పుడు గాంధీ స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్లు సంఘటన స్థలానికి వెళ్లారు. సంబంధిత అధికారి పోలీసులతో కలిసి స్మశానవాటికను పరిశీలించి అక్రమంగా నిర్మిస్తున్న ఫీనిసింగ్ ను వెంటనే తొలగించాలని పోలీస్ శాఖ వారిని మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కబ్జాదారులు ఎవరైనా సరే ఉపేక్షించేదిలేదని ,వారిని చట్టపరంగా శిక్షించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఇదే స్మశానవాటికకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి పునాది రాయి వేసి శంకుస్థాపన చేశామని అన్నారు. అతి త్వరలో స్మశానవాటికకు ప్రహరి, అంతర్గత రోడ్లు,వాకింగ్? ట్రాక్ తో పాటు స్మశాన వాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఎల్లమ్మబండ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెత్తను జిహెచ్ఎంసి రిక్షాల్లో వేసి స్వచ్ఛతకు సహకరించాలి. చంద్రారెడ్డి.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**




ఇంట్లో నిత్యం పేరుకుపోయిన చెత్త చెదరాన్ని రోజు ఇంటిముందుకు వచ్చే జిహెచ్ఎంసి చెత్త రిక్షాల్లో మాత్రమే వేయాలని,బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదని పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు.బస్తి లోని పార్క్ సమీపంలో నిత్యం చెత్త వేయడాన్ని గమనించిన జిహెచ్ఎంసి అధికారుల ఆదేశాలతో సిబ్బంది స్థానికులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి సిబ్బంది పాపిరెడ్డి నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రారెడ్డి పాల్గొని బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిత్యం ఇంటి ముందుకు వచ్చే చెత్త రిక్షాల్లో వేయాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రారెడ్డి తో పాటుగా బి.ఆర్.ఎస్ కూకట్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి,జిహెచ్ఎంసి సిబ్బంది రాములు,మార్క్,రాణి,స్వాతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు భేరి అనంతయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాల వేస్తూ శ్రద్ధాంజలి ఘటించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

మిట్ట కంకల్ గ్రామంలో జనవరి 30వ తేదీన మా కాకా అయిన బేరి అనంతయ్య స్వర్గస్తులైనారు. ఈరోజు ఫిబ్రవరి ఏడో తేదీన దశదినకర్మ నిర్వహిస్తున్నామని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కడుమూరు ఆనందం హైకోర్టు న్యాయవాది కీర్తిశేషులు అనంతయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భేరీ ఆంజనేయులు యాదవ్ రఘురాం యాదవ్ దామోదర్ యాదవ్, ప్రసాద్ యాదవ్ బిల్డర్, పాములేటి యాదవ్, మధు యాదవ్, బేరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పల్లెను పరిశుభ్రంగా ఉంచుదాం..ఎమ్మెల్యే బిఎల్ఆర్









**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను మిర్యాలగూడ మండలం తడకమళ్ల, యాద్గార్ పల్లి గ్రామాల్లో బుధవారం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ వ్యాధికి కారణం దోమలు అధికంగా ఉండటమే అన్నారు. దోమలు నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవడం ఒక్కటే మార్గం ప్రతిఒక్కరూ అధికారులు , పారిశుద్ధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా బాధ్యతయుతంగా ఉండి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలోనే పరిశుభ్రంగా ఉండే ఉత్తమ గ్రామపంచాయతీలను ఎంపిక చేసి ఆ పంచాయతీకి ప్రత్యేక బహుమతి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలోని 46 గ్రామపంచాయతిలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామని ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి.చెన్నయ్య, తహసీల్దార్ ఎన్. హరిబాబు, ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపిపి అమరావతి సైదులు, ఎంపీటీసీలు సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించిన ఎస్ ఐ దామోదర్



**చేర్యాల,ఫిబ్రవరి 7 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ సైబర్ సెల్ టి4 సి వారి ఆదేశానుసారం బుధవారం సైబర్ జాగ్రూక్త దివాస్ సందర్భంగా చేర్యాల మండలంలోని గుర్జకుంట గ్రామ హై స్కూల్ విద్యార్థులకు జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన కల్పించిన చేర్యాల ఎస్ఐ దామోదర్.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ రోజుల్లో టెక్నాలజీ బాగా పెరిగింది టెక్నాలజీ మంచి గురించి మనిషి మనుగడా టెక్నాలజీతో ముడిపడి ఉందని, మరియు అదే సమయంలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, మరియు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టు కుంటున్నారని,జాబ్స్ ఉన్నాయి ఆఫర్లు ఉన్నాయి గిఫ్ట్ వస్తాయని ఎన్నో రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు,దురాశ దుఃఖానికి చేటు డబ్బులు ఊరికే రావు అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకొని మోసపోవద్దని సూచించారు, మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు.మీ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే జాతీయ సైబర్ హెల్ప్ లైన్ 1930 గురించి తెలిపి అవగాహన కల్పించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి, అధ్యాపకులు, చేర్యాల ఏఎస్ఐ నవీన్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత...

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు దాదాపు 70,000రూపాయల విలువైన అన్ని సబ్జెక్ట్





లకు సంబంధించిన స్టడీ మెటీరియల్ను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి నరేందర్ రెడ్డి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇటికాలపల్లిలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాము హాజరై మాట్లాడుతూ. నరేందర్ రెడ్డి ఉద్యోగంలో ఉన్నంతవరకు దేశం కోసం సేవ చేశారు, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కొరకు చేస్తున్న సేవలు మరువలేనివి అని అన్నారు. జనగామ జిల్లా విద్యాశాఖ పక్షాన అభినందన తెలియజేస్తున్నాను అని తెలిపారు. నరేందర్ రెడ్డి గారి సహకారం జనగామ జిల్లాలోని 528 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 35,228 మంది విద్యార్థులు ఏదోరకంగా ఇప్పటివరకు వారి యొక్క సేవలను పొందారని గుర్తు చేశారు.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రైవేట్ పాఠశాల కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కు 10 జి.పి.ఏ. రావాలని కోరినారు.తన వంతు సహకారం ఇంకా చేయడానికి ముందుంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిసిడిఓ గౌసియా బేగం,నోడల్ ఆఫీసర్ మూర్తి ,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి ,అన్నపూర్ణ ట్రస్ట్ జిల్లా ఇంచార్జి గొట్టె కనకయ్య, వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు వేణు,చంద్రశేఖర్ రావు, క్రిష్ణ మోహన్, మురలీకృష్ణ, యాదగిరి,స్వామి, విష్ణు కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో గృహ జ్యోతి200 యూనిట్ల పథకాన్ని అమలు....

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కాంగ్రెస్ నాయకులు...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరోగ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను నెరవేర్చి అత్యంత ప్రాధాన్యత గల గృహజ్యోతి 200 యూనిట్ల పథకాన్ని 50 రోజులు దాటకముందే మంజూరు చేసి బడుగు బలహీన వర్గాలకు వెనుకబడిన తరగతులకు ఎంతో విలువైనటువంటి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని ఈరోజు జనగామ పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కమ్యూనిటీ హాల్లో ఉచిత విద్యుత్ లబ్ధిదారుల సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారు విచ్చేసి 9 సంవత్సరాల అబద్ధం మాటలతో పంచరంగుల ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన బారాస ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా సంక్షేమ పథకాల విషయంలో ఏనాడు చిత్తశుద్ధితో లేదని 100 రోజుల గడువులోనే అత్యంత ప్రాధాన్యత గల పథకాలను పూర్తి చేస్తూ మరో మూడు పథకాలను త్వరలోనే సఫలం చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకునే దిశగా ఈనాడు ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బారాస పార్టీ అనేది ఉండబోదని ప్రజల వద్దకే ఇంటి వద్దకే విద్యుత్ అధికారులు వచ్చి వారికున్న ఆధారాలను పరిశీలించి దారిద్ర రేఖకు దిగువ ఉన్న పేదవాళ్లకు 200 యూనిట్లు వారి ఇంటి వద్దనే మంజూరు చేస్తున్న ప్రభుత్వం ఈ దేశంలో ఎక్కడా లేదని ఆ ఘనత కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందని ఈ సందర్భంగా అన్నారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా శ్రేయస్సు పరమావధిగా అధికారులు పారదర్శంగా పనిచేయాలని అధికారులకు సూచించారు అలాగే ధర్మకంచలోని లబ్ధిదారుల ఇళ్లలోకి అధికారులతో పర్యటించి అధికారులు మంజూరు చేస్తున్న ఉచిత 200 యూనిట్ల పథకాన్ని పర్యవేక్షించారు అలాగే అనంతరం అంబేద్కర్ కమిటీ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ఆ ప్రాంత ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతదని 200 కోట్లు దొంగ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వాడు గెలిచినట్టు కాదని ప్రజలు ఎంతో అద్భుతమైన పద్ధతిలో నాకు మద్దతు తెలిపారని వారి కష్టసుఖాలలో నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం శ్రమిస్తానని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా తెలిపినారు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచరాములు పట్టణ పార్టీ అధ్యక్షులు చెంచార బుచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వాల నర్సింగరావు వంగాల మల్లారెడ్డి సిద్ధిరాములు రంగురవి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల హరిత వేణుమాధవ్ గారు 16 వార్డు కౌన్సిలర్ రామచందర్ గారు బొట్ల నర్సింగరావు గారు తో పాటు స్థానిక 13 వ వార్డు మరియు 16వ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్ గాదపాక ప్రసాద్ వంగపల్లి శ్యామ్ యూత్ కాంగ్రెస్ నాయకులు చింతల సాయి గొంగల్లా సాయి చరణ్ నాగిళ్ల శ్రీధర్ గొల్లపల్లి సాయి గొర్రె ఉమేష్ తోట లావణ్య సునీల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిప్పారపు స్వప్న ఉమా దేవులపల్లి సౌందర్య తోకల హరీష్ ఎర్ర పరమేష్ పోలీస్ శ్రావణ్ యాదగిరి నాగిళ్ళ బాలకృష్ణ సాయి గంగారపు కిషన్ గంగారం సాయి జాలిగం శివ ఎండి స్మైల్ ఎండి సలీం గండి దేవయ్య పిట్టల భాస్కర్ తిరుమలగిరి అందాలు కళ్యాణం గోపాల్ కళ్యాణం సంజన మౌనిక ఖాదర్ షరీఫ్ జబ్బర్ బాయ్ నర్రా భాస్కర్ నర్ర వివేక్ మంతపూర్ ప్రకాశం రోడ్డు సుధాకర్ మరియు అనుబంధ సంఘాల నాయకులు మహిళలు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....



# మంత్రుల రాక.... వినతుల వెల్లువ...



కోదాడ అక్షిత ప్రతినిధి







ఒకేసారి ముగ్గురు మంత్రులు కోదాడ నియోజకవర్గ పర్యటనకు రావడంతో వివిధ శాఖల నుండి వినతులు వెలువయ్యాయి ఎఐటియుసి నాయకులు మేకల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాధాకుమారి గోపమ్మ నీరజమ్మ ధనలక్ష్మి మంగమ్మ వరలక్ష్మి కల్పన ఉమారాణి ఉన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో... రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల సీతారామయ్య ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రులకు వినతిపత్రాలుఅందజేశారు. సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిబొల్లు రాంబాబు , జిల్లా ఉపాధ్యక్షులులక్ష్మీకాంతరెడ్డి,కోదాడ, నడిగూడెం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వేనేపల్లి శ్రీనివాసరావు రావు,వైలక్ష్మీనర్సయ్య,యం.డి.ఖలీల్ అహ్మద్,డి.అంజయ్య, కోదాడ మండలశాఖ గౌరవ సలహాదారులు చిగురుపాటి వరప్రసాద్ రావు పట్టాభిరెడ్డి పాల్గొన్నారు. కేఆర్ ఆర్ డిగ్రీ కళాశాల లో మౌలిక వసతుల కల్పనకు వినతిపత్రం.... కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో గల కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల కు ప్రహరీ గోడ మంజూరు చేయాలని సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎర్నేని వెంకటరత్నం బాబు డాక్టర్ జాస్తి సుబ్బారావు కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి శ్రీనివాస్ నాయుడు రజనీకాంత్ డేగ శ్రీధర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడీ టీచర్స్‌కు మెయిన్ టీచర్స్ గా పదోన్నతి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 29 మినీ అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ అంగన్వాడీ కేంద్రాలుగా స్థాయి పెరిగినందున, అందులో పనిచేస్తున్న 25 మంది మినీ అంగన్వాడీ టీచర్ లకు టీచర్లుగా పదోన్నతి ధ్రువీకరణ పత్రాలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. సిడిపిఓ ఆర్.మమత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మినీ అంగన్వాడీ టీచర్ అధ్యక్షులు వరలక్ష్మి, సూపర్వైజర్లు రేవతి,నజ్మా బేగం, రాధిక, మాధవి, లీలా కుమారి, పద్మ, సుశీల, జ్యోతి, పోషణ అభియాన్ బీసీ కవిత, జూనియర్ అసిస్టెంట్ రాములు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఐదు సంవత్సరాల చిన్నారి నృత్య ప్రదర్శన....

**41 సెకండ్లు ఆపకుండా కూచిపూడి నృత్య ప్రదర్శన....**

**హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డు:రీ హాసిషా...**

జనగామ, అక్షిత ప్రతినిధి:



బుధవారం రోజు మధ్యాహ్నం మైత్రేయ కూచిపూడి జనగామ వారి పాలకుర్తి కోదండ రామశర్మ వారి ఆధ్వర్యంలో మాస్టర్ పులిగిల్ల సుఖేష్ గారి శిష్యురాలు చిన్నారి రిహాన్షించే ఏక చత్వానిషత్ నిమిష నృత్య ప్రదర్శన మరియు వేమన పద్య పటన ప్రదర్శనం చేయడం జరిగినదిఅనగా 41 నిమిషములు ఆపకుండా కూచిపూడి నృత్యం మరియు 41 వేమన పద్యాలు చెప్పడం జరిగినది చిన్నారి వయస్సు 5 సంవత్సరములు కావున ఈ ప్రదర్శన హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కావడం జరిగింది ఇంత చిన్న వయసులో రెండు భిన్నమైన అంశాలతో ప్రదర్శన వలన హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కి తీసుకోవడం జరిగిందిఈ చిన్నారి రిహాన్షి గత రెండు సంవత్సరాలుగా మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం సుఖేష్ మాస్టర్ వద్ద శిక్షణ పొందుతూనే హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్, త్యాగరాజ గాన సభ నందు మరియు విజయవాడ కద్తాల్ హనుమకొండ బ్రహ్మకుమారి వారి ఆధ్యాత్మిక కార్యక్రమాలలోనా జిల్లా కలెక్టర్ గారి ఆఫీసు నందు మరియు తెలంగాణ దశాబ్దోత్సవాలలోనూ అనేక ప్రోగ్రాములు ఇవ్వడం జరిగిందిఈ చిన్నారి నృత్యంతో పాటు వేమన శతకం, భజగోవిందం మరియు భగవద్గీత కూడా ఈ కళాక్షేత్రంలో నేర్చుకుని పలువురి బన్ననలు పొందింది ఈ చిన్నారి కన్న తల్లిదండ్రులు శ్రీ కె నరసింహమూర్తి , శ్రీమతి శ్వేతా లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీల పట్టివేత:



అక్షిత, చిట్యాల

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున మునుగోడు మండలం కు చెందిన నిమ్మల సుమన్ తన రెండు లారీలలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నింపుకొని భద్రాచలం నుంచి హైదరాబాద్కు తరలిస్తుండగా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు పట్టుకొని చిట్యాల పోలీసులకు అప్పగించారు. దాంతో ఎస్ఐ నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు...

# బల్దియా లో రెవెన్యూ (పన్నుల) సమస్యల మేళా

**రెవెన్యూ సంబంధ సమస్యలపై 25 దరఖాస్తుల స్వీకరణ**



వరంగల్, అక్షిత బ్యూరో:

బుధవారం బల్దియా లో నిర్వహించిన రెవెన్యూ (పన్నుల) సమస్యల పరిష్కార మేళా లో నగర ప్రజల నుండి 25 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు.

ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో పన్నుల(టాక్స్) మేళా నిర్వహిస్తున్నామని,ఇట్టి కార్యక్రమం లో నూతన ఇంటి నిర్మాణం యొక్క ఇంటి పన్ను,ఇంటి పన్ను సవరణ,ఇంటి యజమాని పేరు సవరణ,ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు,ఖాళీ స్థలం పన్ను నుండి ఇంటి పన్ను కు మార్పు తదితర సమస్యల పై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భం గా అదనపు కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమం లో సుపరిండెంట్ లు అనిల్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో చేనేత హస్తకళ ప్రదర్శన ను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం మయురిసెంటర్ పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఖమ్మం ప్రజలకు శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శన ను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని చేతులు మీదుగా ప్రారంభించారు. ఈనెల 28వ వరకే ఉంటుందని ప్రతిరోజు ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు తెరవబడి ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కంభంపాటి పద్మజ శ్రీనివాస్ కోరారు. ఉత్పత్తిదారులచే నేరుగా తయారీ అమ్మకాలు జరుగుతాయని అన్నారు. పోచంపల్లి మంగళగిరి చీరాల శారీస్ డ్రస్ మెటిరియల్స్ కలంకారి శారీస్ మెటీరియల్స్ ఉప్పాడ నారాయణపేట గద్వాల్ మాధవరం ధర్మవరం పట్టుశారీస్ కాశ్మీరీ శారీస్ కాశ్మీరీ డ్రెస్ మెటీరియల్స్ బెంగాలి కాటన్ ప్యాన్సి డ్రస్ మెటీరియల్స్ బాగల్పూర్ శారీస్ డ్రెస్ మెటీరియల్స్ కలకత్తా జామ్ ధానీ వర్క్ శారీస్ కాంత వర్క్ ధారీస్ డ్రస్ మెటీరియల్స్ బంధినీ శారీస్ లెహెంగాస్ గాగ్రాస్ బంజారా బ్లౌజ్ పీసెస్ లక్నో చికాన్ టాప్స్



వర్కు శారీస్ బెంగాలీ కాటన్ శారీస్ వరంగల్ టవల్స్ తిరుపూర్ టీ షర్ట్స్ నైట్ పాంట్ లుగీలు డోర్ మ్యాట్స్ కార్పెంట్ దుప్పట్లు జైపూర్ బెడ్ షీట్స్ మీరట్ బెడ్ షీట్స్ ఖాదీ వస్త్రములు దివాన్ సెట్స్ కర్టన్స్ సోఫాకవర్స్ మొదలైన వస్తువులతో పాటు కొండపల్లి ఏటికొప్పాక చెక్కబొమ్మలు హైదరాబాద్ మంచి ముత్యములు సారంగపూర్ ఉడెన్ వేర్ బ్లాక్ మెటల్ వైట్మెటల్ 1 గ్రామ్ గోల్డు జ్యువెల్లరీ వెండి ఇత్తడి పూజా వస్తువులు జ్యూట్ బ్యాగులు లెదర్ బ్యాగులు జైపూర్ బ్యాంగిల్స్ మైసూర్ అగర్ బత్తీలు మైసూర్ రోజ్ వుడ్ పూటా సామాగ్రి కాశీ రుద్రాక్షలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

# మరణించిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

**సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్...**

జనగామ, అక్షిత ప్రతినిధి:



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కోడూరు శివకుమార్ గౌడ్ బుధవారం రోజు కొన్ని గ్రామంలో ఇటికాల బాలరాజ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం నింపి వారికి అంత్యక్రియల గాను 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొప్పురపు సిద్ధారెడ్డి, వేముల శ్రీనివాస్ గౌడ్, కుల సంఘం అధ్యక్షులు నడిమింటి బాలయ్య, అంబదాసు, ఇటికాల అభినయ్, కందుకూరినవీన్ గౌడ్, పిట్టల బాలరాజ్ , అంబాల ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చేర్యాల,ఫిబ్రవరి 7 అక్షిత ప్రతినిధి:



రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా, సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ ఐపీఎస్ ఆదేశానుసారం బుధవారం చేర్యాల పట్టణం ప్రజల ప్రజలకు, వాహనాదారులతో చేర్యాల ఎస్ ఐ దామోదర్, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కవిత ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్ వారు డ్రైవింగ్ చేసినచో ప్రమాదకరం మరియు చట్ట ప్రకారం నేరమని, డ్రైవింగ్ చేసేవారు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి సూచిస్తూ,ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు గురించి తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకుఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు గీతాశ్రేయంలో విశ్వహిందూ పరిషత్ సమావేశం....



జనగామ, అక్షిత ప్రతినిధి:

నేడు గురువారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం స్థానిక గీతాశ్రమంలో కలదు. ఇట్టి సమావేశానికి ప్రాంత ఉపాధ్యక్షులు నరసింహమూర్తి విభాగం ప్రముఖ చంద్రబాబు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ, మండలాల్లోని అన్ని మండల కమిటీలు పాల్గొంటారని, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం (బంగారం) ఇంటి వద్ద నుండి పోస్టల్ ఆన్లైన్ ద్వారా సమర్పించే కేంద్రాన్ని ప్రారంబించిన మంత్రి సురేఖ

వరంగల్, అక్షిత బ్యూరో:

తెలంగాణ సమాజం మహిమాన్విత శక్తులుగా కొలిచే శ్రీ సమ్మక్క సారక్కల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్రమైన కార్యంగా భావిస్తారని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతరకు వెళ్ళలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రారంభించారు. తన మనవడు కొండా మురళీకృష్ణ పేరును మీ సేవ వెబ్సైట్ లో నమోదు చేసి, బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని మంత్రి సురేఖ పొందారు. వివిధ కారణాలతో సమ్మక్క సారాలమ్మలను దర్శించుకోలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఐటి శాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు నేటి నుంచే ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. మీ సేవ (ఆన్లైన్, ఆఫ్ లైన్), టి యాప్ ఫోలియో (ఆన్లైన్), పోస్టల్ డిపార్ట్మెంట్ల (ఆఫ్ లైన్) ద్వారా ఎవరి పేరు మీదైతే బంగారం సమర్పించాలనుకుంటున్నారో వారి బరువును అనుసరించి డబ్బులు చెల్లించి ఈ సేవలను బుక్ చేసుకునే వెసులుబాటును దేవాదాయ శాఖ అందిస్తున్నది. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీ సేవా సెంటర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు తెలంగాణలో 6 వేల కేంద్రాలు ఈ సేవలను అందిస్తాయి. దేవాదాయ శాఖ సంవత్సరం పొడవునా బంగారం సమర్పణ సేవలను అందిస్తుంది. బంగారం సమర్పణతో పాటు, అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్ట్ మెంట్, టి యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లించినట్లైతే, పోస్టల్ డిపార్ట్ మెంట్ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, పోస్టల్ డిపార్ట్ మెంట్, మీ సేవ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# సెప్టెంబర్‌లో వస్తున్న గ్యాంగ్‌స్టర్

పవన్‌కల్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా నిర్మాణం నుంచే అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నది. కొద్ది మాసాల క్రితం విడుదలైన ఫస్ట్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. పవన్‌కల్యాణ్ ట్కస్టైలిష్ లుక్స్‌తో కనిపించారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే.. ముంబయి, జపాన్ నేపథ్యంలో నడిచే గ్యాంగ్‌స్టర్ కథాంశమిదని, పవన్‌కల్యాణ్ ఇప్పటివరకు ఈ తరహా రోల్‌లో కనిపించలేదని అంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుందని తెలిసింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ నిర్మిస్తున్నారు.






# అదే చివరి సినిమా

తమిళ అగ్ర కథానాయకుడు దళపతి విజయ్ రాజకీయాల్లోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఆయన 'తమిళ వెట్రి కజగం' పేరుతో పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 2026లో తమిళనాడు అసెంబ్లీకి జరిగే ఎన్నికలే లక్ష్యంగా తమ పార్టీ కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. క్రియాశీలక రాజకీయాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టే యోచనలో ఉన్న విజయ్ తన 69వ సినిమా పూర్తిచేసిన అనంతరం సినీ రంగానికి గుడ్‌బై చెప్పనున్నట్లు పార్టీ ప్రకటన రోజునే వెల్లడించారు. ప్రస్తుతం విజయ్ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) చిత్రంలో నటిస్తున్నారు. ఆయనకు ఇది 68వ చిత్రం. వెంకట్‌ప్రభు దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమా పూర్తయిన వెంటనే 69వ సినిమా పట్టాలెక్కనుంది. ఈ సినిమా కోసం పలువురి దర్శకుల పేర్లు తెరపైకొస్తున్నాయి.

# ఆయన అభిమానిగా మారిపోయా

ఇందులో నా పేరు రచన. యూనిక్ గోల్స్ వున్న అమ్మాయిని. ఈ సినిమాలో అంతర్లీనంగా అద్భుతమైన ప్రేమకథ కూడా ఉంటుంది. దాని గురించి ఇప్పుడు రివీల్ చేయలేను. ఈ సినిమాలో యాక్షన్ ఎంత కొత్తగా ఉంటుందో, రొమాన్స్ కూడా అంత కొత్తగా ఉంటుంది. హీరోహీరోయిన్ల పాత్రల మధ్య కెమిస్ట్రీ యూనిక్‌గా ఉంటుంది' అని కథానాయిక కావ్య థాపర్ అన్నారు. రవితేజ హీరోగా రూపొందిన 'ఈగల్' సినిమాలో ఆమె కథానాయిక. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరులతో ముచ్చటించింది కావ్య థాపర్. ' ఓ బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ముంబైలో ఉన్న సమయంలో ఈ సినిమా దర్శకుడు కార్తీక్ ఈ కథ చెప్పారు. చాలా కొత్తగా అనిపించింది.





ఈగల్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కావ్య తాపర్ ఖతర్నాక్ లుక్స్..

# ప్రేమలో నందనందనా..

విజయ్ దేవరకొండ 'గీతగోవిందం' చిత్రంలో 'ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే..' పాట చక్కటి రొమాంటిక్ మెలోడీగా సంగీతప్రియుల్ని ఆకట్టుకున్న విషయం తెలిసిందే. గోపీసుందర్ స్వరపరచిన ఈ పాటను సిధ్‌శ్రీరామ్ ఆలపించగా..అనంత్ శ్రీరామ్ రచన చేశారు. తాజాగా ఇదే కాంబో విజయ్ దేవరకొండ తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'లో ఓ పాట కోసం వర్క్ చేశారు. దిల్‌రాజు–శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 5న విడుదలకానుంది. మృణాల్ ఠాకూర్ కథానాయిక. మంగళవారం నుంచి మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులోభాగంగా 'నందనందనా..' అనే లిరికల్ సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. ఈ నెల 7న పూర్తి పాటను రిలీజ్ చేయబోతున్నారు. 'ఇంకేం ఇంకేం కావాలి..' పాట తరహాలోనే 'నందనందనా..' చక్కటి ప్రేమగీతంగా ఆకట్టుకుంటుందని, నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ ప్రధానాకర్షణగా నిలుస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: కేయూ మోహనన్, సంగీతం: గోపీసుందర్, రచన–దర్శకత్వం: పరశురామ్ పెట్ల.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలి

-తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక

రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య

-మంత్రి పొంగులేటికి వినతించిన బత్తుల సోమయ్య





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలని వారికి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు.ఖమ్మం జిల్లాలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులని గుర్తించి న్యాయం చేయలన్నారు.మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఎన్నికల మెనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమ కారులను గుర్తిస్తామనే హామీ ఉద్యమకారులందరినీ కొత్త ప్రభుత్వ ఏర్పాటు వైపు నడిచేలే చేసింది.అదే క్రమంలో ప్రభుత్వం ఏర్పాడ్డాక ఉద్యమకారులుగా గుర్తింపు పొందాలంటే ఎఫ్ఐఆర్ నమోదై ఉండాలనే నిబంధన ఆలోచింపచేసేదే కాక ఆచరణీయమైనది కాదని ఉద్యమకారులు సర్వత్రా చర్చించుకుంటున్న విషయం.ఉద్యమ కారులను గుర్తించేందుకు రాష్ట్ర జిల్లా స్థాయిల్లో ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన వారి అధ్యక్షతన కమిటీలు వేయించి ఆధారాలను పరిశీలించి, నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక తమకు విజ్ఞప్తి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు కోయ వెంకటరమణ తీగల రాము తోట వెంకటనారాయణ అశోక్ సింగ్ గుంటుపల్లి వీరబాబు రామాంజనేయులు వడ్డే బోయిన వెంకటేశ్వర్లు వడ్డెల్ల రాజేష్ తుడుం వీరబాబు గడ్డం ఎల్లయ్య కుర్రి ముత్తయ్య కృష్ణమూర్తి పి. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగిణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడూతూతెలంగాణ ఉద్యమం ప్రపంచ చరిత్రలో ఒక శిలా శాసనం. ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి బిడ్డా ఈ నేల తల్లి చనుబాల రుణం తీర్చుకునేందుకు నెత్తులు పగిలినా, నెత్తురు ఓడినా, తను ఓడకూడదు అనుకున్నారు. తమ ప్రాణాలను పూచిక పుల్లతో సమానంగా భావించి తన జీవితాన్ని, కుటుంబాల్ని, భవిష్యత్తు ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిర్లు ఊదిన త్యాగధనులు ఉన్న గడ్డ ఇది. ఈ పోరాటంలో ఎందరో వీరులు నేలకు ఒరిగారు. ఈ ఉద్యమకారులు ఆశించింది తెలంగాణ బానిస సంకెళ్లు తెగి, స్వరాష్ట్ర సాధన సాధించడమనే ఒకే ఒక్క ఆకాంక్షతో ప్రాణాలను సమిధలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తాము కోరుకున్న ఆశయాలు సిద్ధిస్తాయనే లక్ష్యంతో ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి భవిష్యత్ తరాల కోసంలి నెత్తుటి దీపాలై వెలుగులు పంచారు. కానీ నయా నియంతల, కుట్రరాజకీయాల్లో, ఉద్యమ ముసుగులో దాగిన రాజ్యాధికార కాంక్షకుల దోపిడిలో వీరి ఉద్యమ త్యాగాలు కనమరుగు అయ్యాయి. ఈ కొత్త వెలుగుల నీడలో పోరాట యోధుల ఊసు మరుగయ్యింది. దశాబ్ధకాలం తరువాత తెలంగాణకు కొత్త వెలుగు వచ్చిందన్న ఆశ చిగురించింది. ప్రజలు కోరుకున్న తెలంగాణ సిద్ధించింది అన్న సంబరాలు తెలంగాణ ప్రజల గుండె చప్పుడై నినదిస్తున్నాయి. అదే క్రమంలో కొత్త ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు విషయంలో పెట్టిన నిబంధన పంటి కింద రాయిలా పరిణమించింది. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డలు తమ చదువులు మానుకొని, ఉద్యోగాల ప్రయత్నాలు వదులుకొని, కంచెలు దాటి, బుల్లెట్లకు ఎదురు నిలబడి, పోరాడిన సందర్భం ప్రతి తెలంగాణ బిడ్డ మరవని జ్ఞాపకం. ఒక తెలంగాణ బిడ్డను మరో తెలంగాణ పోలీసు చేయి చేసుకోలేక తుపాకీతో కాల్చుకున్న అరుదైన ఉద్యమ చరిత్ర తెలంగాణది. ఇక్కడ కానిస్టేబుల్ క్రిష్ణయ్య పై ఏ ఎఫ్ ఐ ఆర్ లేదని ఉద్యమకారుడు కాదని అందామా.. అమరుడు అసలే కాదని ముద్ర వేద్దామా..? తెలంగాణ ఉద్యమాన్ని కళ్లారా చూసి చలించి తన ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినిది త్యాగం కాదందామా ? ఆమె ఉద్యమంలో భాగం కాదని నిరూపిద్దామా.. గౌరవనీయులైన పెద్దలకు మేము ఈ లేఖ ద్వారా తమకు ఒక ప్రధాన విషయాన్ని విన్నవించే ప్రయత్నం చేయదలిచాము. " తెలంగాణ ఉద్యమ కారుడు అంటే కచ్చితంగా కేసు నమోదై ఉండాలని, ఆరు హామీల్లో తెలంగాణ ఉద్యమ కారుడికి ఇచ్చే పథకాల విషయంలో కచ్ఛితంగా ఎఫ్.ఐ.ఆర్ నెంబర్ నమోదు చేయాలన్న నిబంధన ఉద్యమకారులను గుర్తించడంలో నిష్పాక్షికత కొరవడే అవకాశం ఉంది" అనే వాదన తెలంగాణ ఉద్యమ కారుల నుంచి వినిపిస్తోంది. గౌరవనీయులైన పెద్దలకు ఈ విషయంలో తెలంగాణ ఉద్యమకారుల పక్షాన ము విన్నవించే అంశం ఏమిటంటే... ఒక రాస్తారోకో లేదా ధర్నా జరిగే సందర్భంలో ఆయా ఉద్యమంలో లేదా, ఆయా పోరాటంలో ప్రధాన భూమిక పోషించే వారిని మాత్రమే అరెస్టు చేసి, కేసులు నమోదు చేస్తారే తప్ప ఉద్యమంలో పాల్గొన్న వారి అందరి పైనా కేసులు నమోదు చేయడం జరగదనేది పెద్దలకు తెలియంది కాదు. అదే క్రమంలో కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలో ఖమ్మంలో సుమారు వందల మంది ఉద్యమకారులు రోడ్ల పై బైఠాయించారు, నిరసన తెలిపారు. అందులో కేవలం ఉ ద్యమకారులకు నాయకత్వం వహించే వారి పైనే కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. అరెస్టుల తరువాత ఆందోళన చేసిన వారిని ఉద్యమకారులు కాదని అనలేం. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ పిలుపుకు, ప్రొఫెసర్ కోదండరాం సార్ పిలుపుకు స్పందించి లక్షలాది మంది ఉద్యమకారులు సాగరహారం, మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేశారు. వీళ్లందరూ లాఠీలను తట్టుకొని, కంచెలను దాటి లక్ష్యాన్నీ చేరాలన్న దీక్షతో వచ్చారు. ఈ మిలియన్ మార్చ్ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల పై ఎందరి పై ఎఫ్ ఐ అమ్ము అయ్యాయో ప్రభుత్వం చెప్పగలదా ? అయితే ఒక్కరోజో లేదా రెండు రోజులో తెలంగాణ నినాదం కోసం జై కొట్టిన వారి గురించి మేము ప్రస్తావించదలుచుకోలేదు. అలా చెబితే వలస వాదకులకు వత్తాసు పలికిన రాజకీయ శక్తులను మినహాయించి, తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ జై తెలంగాణ అని నినదించిన వాళ్లే. వాళ్లంతా ఉద్యమ కారులు అని గుర్తించలేం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తిండీ నీళు మాని, ప్రధాన ఉద్యమ కారులకు వెన్నుదన్నుగా నిలిచి, వాళ్ల వెంట నడిచి నిలిచిన వాళ్లను మరవకూడదు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం




















## లిఫ్ట్ ఇరిగేషన్ల తో కోదాడ నియోజక వర్గం సస్యశ్యామలం చేస్తాం

## వంద పడుకల వైద్యశాలతో కోదాడలో మెరుగైన వైద్య సేవలు

## కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గాలతో కుటుంబ సంబంధం...మంత్రి ఉత్తమ్

## వైద్యం.. విద్య రెండు ప్రభుత్వ బాధ్యతలు

## మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు వైద్యశాల నిర్మాణానికి 26 కోట్లు మంజూరు చేశా....

## ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచాం.... మంత్రి దామోదర రాజనర్సింహ

## నీటిపారుదల శాఖ బాగుంటే వ్యవసాయ శాఖ బాగుంటుంది..

## వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తా..

## మంత్రి తుమ్మల

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో వంద పడకల ప్రభుత్వ వైద్యశాల కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన నిర్వహించి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గ ప్రజలతో రాజకీయ సంబంధమే కాదు కుటుంబ సంబంధం ఉందని ప్రజల కష్ట సుఖాల్లో తాము భాగస్వాములుగా ఉంటామన్నారు తాను మంత్రిగా ఉన్నప్పుడు శాంతినగర్ లో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో ఉత్తం పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేశామన్నారు కానీ పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ లిఫ్ట్ ఇరిగేషన్ ను అభివృద్ధి చేయకుండా మూలన పడేసిందన్నారు ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అభ్యర్థన మేరకు లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధికి ఐదు లక్షల మంజూరు చేశాను అన్నారు మండలంలోని రెడ్ల కుంట చుట్టుపక్క గ్రామాల రైతుల 30 ఏళ్ల ఆకాంక్ష రెడ్ల గుంట పక్కన వాగు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు 47 కోట్లు మంజూరు చేశానన్నారు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ తో 5000 ఎకరాల భూమి సస్యశ్యామలమవుతుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాల 100 పడకల వైద్యశాలగా ఏర్పాటు చేసేందుకు 26 కోట్లు మంజూరు చేయించాను అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన రాజకీయ నాయకులని కితాబిచ్చారు ఆయన సహకారంతో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తానన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ విద్యా వైద్యం రెండు ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వ వైద్యశాలల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు ఆ దిశలో వైద్యాధికారులు పనిచేయాలన్నారు కోదాడ ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాల గా మార్చేందుకు 26 కోట్ల రూపాయలు మంజూరు చేశానన్నారు ఆరోగ్యశ్రీని ఐదు లక్షల పరిమితి నుండి 10 లక్షలకు పెంచామన్నారు సేవ చేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలన్నారు. ఏడాదిలోపుల వంద పడకల వైద్యశాల నిర్మాణం పూర్తి చేసి తిరిగి ఉత్తం తో కలిసి వైద్యశాలను ప్రారంభిస్తామన్నారు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రజలకు అందిస్తామన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఉత్తంకుమార్ రెడ్డి పేరులేనే కాదు వ్యక్తిగా ఉత్తముడని కొనియాడారు మంచి పాలకులను కోదాడ ప్రజలు ఎన్నుకున్నారని ప్రశంసించారు ప్రాజెక్టులను నిండా నీళ్లు ఉండి ఆ శాఖ బాగుంటే తన శాఖ బాగుంటుందని ఉత్తం బాగుంటే తాను బాగుంటానని తాను బాగుంటే రైతులు బాగుంటారని సభలో నవ్వులు పూయించారు. 1983 నుండి రాజకీయాల్లో ఉన్నానని ఖమ్మం కోదాడ వేరు కావని ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ తర్వాత తెలుగుదేశం పాలనలో కోదాడ నియోజకవర్గం ప్రజలతో అనుబంధం ఎంతో ఉందన్నారు మంత్రిగా రహదారుల విషయంలో ఖమ్మం నల్గొండ జిల్లాలో రహదారుల అభివృద్ధికి కృషి చేశానన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అన్నిటిని అమలు చేస్తామన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తానని రైతులు తమ వ్యవసాయం తాము చేసుకొని సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆర్డీవో సూర్యనారాయణ , డాక్టర్ దశరథ వైద్యశాఖ కార్యదర్శులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల్లో నమ్మకం వచ్చేలా వైద్యాధికారులు పని చేయాలి

-తీర్థాల గుదిమళ్ళ పల్లె దవాఖాన భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందనే నమ్మకం ప్రజల్లో రావాలని ఆ దిశగా ప్రభుత్వ వైద్యాధికారులు పని చేయాలని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన రూ. 20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ళ గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్యాధికారులు సిబ్బంది స్థానికంగా ఉండాలని కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత ఉందని ఆయన అన్నారు. అభయహస్తం కింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ క్రింద వైద్య ఖర్చు రూ. 10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో 2 కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు హామీ మేరకు మిగతా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా 6 గ్యారంటీలను లబ్ధిదారుల గుమ్మానికి పంపించే బాధ్యత చేపడతామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు మహిళలకు రూ. 2,500 పెన్షన్ రూ. 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని ఇచ్చిన తెలంగాణను కాపాడుకుంటామని మంత్రి అన్నారు.అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, పాఠశాల కాంపౌండ్ ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మన పిల్లలకు ఎలా చదివించాలని తపన పడతామో అలాగే పాఠశాల విద్యార్థులను చదివించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు నియోజకవర్గం మొత్తంగా ఒకే కార్యాచరణ చేసి సురక్షితమైన త్రాగునీరు అందించుటకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఇన్ చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్ జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి పీఆర్ ఇఇ పాండురంగ విఠల్ మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత వాణిశ్రీ ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ తహసీల్దార్ రామకృష్ణ మండల విద్యాధికారి శ్యాంసన్ ఎంపిడివో రవీందర్ రెడ్డి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గుజ్జ లో ప్రారంభించిన పారిశుధ్య కార్యక్రమాలు

**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుజ్జ గ్రామంలో వారం రోజుల పారిశుధ్య కార్యక్రమాలను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారి బి వెంకన్న పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వంటెపాక లింగస్వామి మాట్లాడుతూ స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పర్యావరణ పరిరక్షణ కోసం గుజ్జ గ్రామస్తులు తమ వంతు బాధ్యతగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగం డైరెక్టర్ ఎర్ర శ్రీశైలం, నరి జగదీష్, గ్రామపంచాయతీ సిబ్బంది చాడ లింగస్వామి, ఉపాధి హామీ సిబ్బంది నరసింహ, ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

ఈ నెల 16న జరిగే కార్మికుల సమ్మె



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం, 8 ఫిబ్రవరి 2024 పేజీలు : 8


# ప్రతి గ్రామం... పరిశుభ్రంగా ఉంచాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను మిర్యాలగూడ మండలం తడకమళ్ల, యాద్గర్ పల్లి గ్రామాల్లో బుధవారం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ వ్యాధికి కారణం దోమలు అధికంగా ఉండటమే అన్నారు. దోమలు నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక్కటే మార్గం ప్రతిఒక్కరూ అధికారులు , పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా బాధ్యతయుతంగా ఉండి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలోనే పరిశుభ్రంగా ఉండే ఉత్తమ గ్రామపంచాయతీలను ఎంపిక చేసి ఆ పంచాయతీకి ...మిగతా 2లో



## పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరేళ్ల విఠలాచార్య ని సన్మానించిన ఆర్టీఐ రక్షక్ టీం

వార్త 8లో



## పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల ఎఫ్ ఎల్ సి

వార్త 8లో

# ఎనిమియా ముక్త్

### తెలంగాణ కింద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్బిఎస్కె)కింద పాఠాశాలల, జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం ప్రభుత్వ బధిర ఆశ్రమ పాఠశాల, పట్టణంలోని



ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, తదితర పాఠశాలలో ఆర్బిఎస్కె ఇంచార్జి, వైద్యాధికారులు డాక్టర్ నితిన్ ప్రసాద్ రాయ్, డాక్టర్ మసీహ ఆధ్వర్యంలో వైద్య రక్త పరీక్షలు నిర్వహించారు. రక్త హీనత ఉన్న విద్యార్థులను గుర్తించి ఉచితంగా ఐరన్ మాత్రలు అందజేశారు. తీవ్ర ఐరన్ లోపమున్న బాలలను జిల్లా కేంద్ర ఆసుపత్రికి రెఫెర్ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయశ్రీ, పాఠశాలల, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# నదీ జలాలపై శాస్త్రీయ పరిష్కారం అవసరం





వార్త 2లో

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం... వి.జగదీశ్వర్ గౌడ్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**



శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, ఇంచార్జ్ మంత్రి ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు.



## అయిలు క్యాలెండరును ఆవిష్కరించిన న్యాయవాదులు

వార్త 8లో

# నదీ జలాలపై శాస్త్రీయ పరిష్కారం అవసరం

-కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత సరికాదు

-రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్రం కొట్లాటలు

-ఆర్నెల్లలో ప్రభుత్వం కూలుతుందనే శాపనార్థాలు తగవు

-తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదు

-ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లానో అంత త్వరగా రికవరీ

-విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నదీ జలాల సమస్యపై శాస్త్రీయ పరిష్కారం అవసరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.ఆంధ్రా తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల సమస్య ద్వారా కేంద్రం లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కృష్ణా రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కృష్ణా నదిపై ప్రాజెక్టులను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. ఆర్నెల్లలో ప్రభుత్వం కూలుతుందని బీఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యలను తమ్మినేని ఖండిరచారు. అస్వస్థత నుంచి బయటపడిన తర్వాత తొలిసారి బుధవారం ఖమ్మం వచ్చిన వీరభద్రానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనం వద్ద ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదని సీపీఐ(ఎం) సిద్ధాంతం అన్నారు. కేంద్రం లిటికేషన్స్ సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు కేంద్రం అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ ఆ హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని తరలించే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల మధ్య తగవులు పెడుతోందని ఆరోపించారు. దేశం మొత్తానికి ఒకే ఎన్నిక ఉండాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కేంద్రం కమిటీ ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో భాగమే తప్ప మరొకటి కాదన్నారు.ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి అవలంబిస్తోందన్నారు. కేరళలో కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా గురువారం జరిగే ఆందోళనకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మద్దతు ఇచ్చిందన్నారు.కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదీన నిర్వహించే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.పెరుగుతున్న ధరలు, కార్మికవర్గం అసంతృప్తి మైనార్టీలను లేకుండా చేసే ధోరణిపై బీజేపీ దృష్టి సారించిందన్నారు. రామాలయం నిర్మాణంతో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఇప్పటికీ 9 సార్లు కూటమిలు మార్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైఖరీని దేశ ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు.జాతీయంగా ఇండియా కూటమి మధ్య వైరుధ్యాలు తగ్గించి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు.అహంకార ధోరణితోనే బీఆర్ఎస్ ఓటమి.బీఆర్ఎస్ అప్రజాస్వామిక అహంకార ధోరణిని సీపీఐ(ఎం) నిరసించిందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల్లో రెండిటిని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ పార్టీ స్వాగతించిందన్నారు. అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు.కేసీఆర్ ఓటమి తప్ప కాంగ్రెస్ విజయం కాదన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందనే బీఆర్ఎస్ శాపనార్థాలు సరికాదని తమ్మినేని అన్నారు. ధరణి భూ సమస్యలు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తమ్మినేని కోరారు.పాలేరు పాతకాలువకు నీరివ్వాల్సిందే.పాలేరు పాతకాలువ ఆయకట్టు పరిధిలో 14,500 ఎకరాలుండగా దానిలో 7వేల ఎకరాల్లో యాసంగి వరి చెరకు తదితర పంటలు సాగయ్యాయని వీటికి నీరు ఇచ్చేలా ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.సాగు తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను ఆరోగ్యం ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లిందో అంత త్వరగా కోలుకున్నానని ప్రస్తుతం తన ఆరోగ్యం గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. అంతకుముందు తమ్మినేనికి సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం.సాయిబాబు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ పొన్నం వెంకటేశ్వర్లు మాచర్ల భారతి భూక్యా వీరభద్రం బండి రమేష్ బుగ్గవీటి సరళ వై.విక్రమ్ బొంతు రాంబాబు కళ్యాణం వెంకటేశ్వరరావు చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం... పరిశుభ్రంగా ఉంచాలి







(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక బహుమతి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలోని 46 గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి.చెన్నయ్య, తహసీల్దార్ ఎన్. హరిబాబు, ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపిపి అమరావతి సైదులు, ఎంపీటీసీలు సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బాల్క సుమన్ పై బాలానగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు. కాంగ్రెస్ నాయకులు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కఠిన చెర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజవర్గం నాయకులు ఉన్నత అధికారులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై బాల్కసుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం తన స్థాయిని విస్మరించి సభ్య సమాజంతల దించుకునేలా వ్యవరించడం బాధాకరం మాజీ ఎమ్మెల్యే సుమన్ ఇష్ట రాజ్యాంగ వ్యవరించడం మానుకోవాలి వెంటనే బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ లు చెప్పాలని డిమాండు చేస్తున్నాం లేదంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిన శాస్తి చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కొండ కింది పుష్పారెడ్డి, మాజీ.చైర్మన్ లక్ష్మయ్య,మేడ్చల్ జిల్లా యస్సీ విబాగం ఉపాధ్యక్షులు మధు మోహన్,బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, ఎడ్ల మోహన్ రెడ్డి, లీగల్ సెల్ జావిద్ అలీ,డివిజన్ జనరల్ సెక్రెటరీ మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్, సీనియర్ నాయకులు అనిల్ , ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ చిట్యాల గ్రామ కమిటీల ఎన్నిక

చేర్యాల,ఫిబ్రవరి 7 అక్షిత ప్రతినిధి: జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, చేర్యాల మండలంలోని చిట్యాల గ్రామంలో బుధవారం మండల నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా బసవరాజు యాదగిరి, ఉపాధ్యక్షునిగా బందీగా శ్రీధర్, ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ కొమ్మురవి, మంజ మల్లేశం, రంగు శంకర్, తాళ్లపల్లి వెంకటేష్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి రాకేష్ కృష్ణ, జనగామ నియోజకవర్గ ఒబీసీ అధ్యక్షులు జానకి స్వామి, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు భూమని బాలరాజు, మరియు అందేనాని బాబు, తదితరులు పాల్గొన్నారు.



# అనాధల ఆకలి తీర్చడమే దీవెన ఫౌండేషన్ యొక్క లక్ష్యం

నాంపల్లి, అక్షిత న్యూస్:
మండలంలోని మల్లపురాజు పల్లి గ్రామంలో సామల భాగ్యమ్మ అనే అనాధ వృద్ధురాలు గ్రామపంచాయతీలో కొన్ని రోజులుగా నివాసం ఉంటుండగా ఈ విషయం తెలుసుకున్న దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య వారి టీం తో అక్కడికి చేరుకొని ఆమెకు ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులను సహాయం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి అనాధలని దిక్కులేని వారిని వితంతువులను తల్లిదండ్రి లేని అనాధల పిల్లలను చూస్తే నా మనసు చలించిపోతదని నా వంతు వారికి ఏదో ఒక సహాయం చేయాలని ఉంటుంది అందుకనే ఇలాంటి అనాధలకు సహాయం చేయడమే నా జీవిత లక్ష్యంగా భావించి నా చేతనైన సహాయం వారికి అందిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ రెడ్డి, వెంకటాచారి, బీఎస్పీ నాయకులు పల్లేటి వినోద్ కుమార్, బీజేవైఎం నాయకులు సతీష్, జర్నలిస్ట్ పూదరి పురుషోత్తం, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి

నాంపల్లి, అక్షిత న్యూస్:



గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(సిఐటియు) వివో ఏలు వారితోపాటు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని సమ్మె నోటీస్ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో శేషు కుమార్ కి ఇన్చార్జి ఎపిఎం సత్యనారాయణ మహిళా సంఘాం అధ్యక్షురాలు జి ఇందిరాకి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలాగా పనిచేస్తూ కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతూన్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులలో లక్షల కోట్ల రుణాలు తీసుకున్నటువంటి విజయ్ మాల్యా నీరో మోడీ లలిత్ మోడీ ఇలా అనేకమంది 12 లక్షల కోట్ల బ్యాంక్ రుణాలను కరోనా కాలంలో మాఫీ చేస్తూ వారికి ఊరటను ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కార్మిక వ్యవసాయ కార్మికులకు రైతులకు మొండి చెయ్యి చూపించిందని అన్నారు. రాబోయే ఎన్నికలలో మళ్లీ అధికారంలోకి ఎలా రావాలని ఎత్తుగడలో భాగంగా దేశంలో మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రైతులు కార్మికులు వ్యవసాయ కూలీల ఆదివాసీల హక్కులను కాలరాసే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ చర్యలను వెనక్కి కొట్టాలంటే దేశంలో మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ లో జరిగిన రైతాంగ పోరాట స్ఫూర్తితో నేడు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ఆదివాసీలు కలిసి కేంద్ర ప్రభుత్వ తీరుపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

ఫిబ్రవరి 16 సమ్మె జయప్రదం కోసం అన్ని యూనియన్ల గ్రూప్ మీటింగ్స్ కరపత్రాల పంపిణీ సంతకాల సేకరణ ద్వారా ప్రజల్లో విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. నియోజకవర్గం వారీగా సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కోసం మండల గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఎలు సంఘం మండల అధ్యక్షురాలు ఎస్.కే సైదాబేగం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల ప్రధాన కార్యదర్శి పల్లెటి హరికృష్ణ, గాదపాక మరియమ్మ, పరహణ, వెంకటమ్మ, అలివేలు, కవిత, కలమ్మ, యాదమ్మ, మస్తానా బేగం, ఈరమ్మ, తేజ, సులోచన, సుమలత, ఫకీర్, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

గరిడేపల్లి అక్షిత న్యూస్



గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ వద్ద మంగళవారం రోజు అనగా . 06.02.2024 మధ్యానం 03.00 గంటల సమయంలో మృతుడు మిడిసినమెట్ల కృష్ణయ్య, వయసు. 51 సం!!లు, పొనుగోడు గ్రామం అనునతను తన బైక్ పై నేరేడుచర్ల వెళ్ళి తిరిగి వస్తుండగా ఎల్‌బి నగర్ ఎన్ ఎస్ పి కెనాల్ వద్దకు వచ్చేసరికి అదే సమయంలో నేరేడుచర్ల వైపు నుండి వచ్చిన బైక్ మృతుని బైక్ ను క్రాస్ చేసి సడన్ గా బ్రేక్ అప్లై చేయడంతో వెనుక నుండి వస్తున్న మృతుని బైక్ ముందు బైక్ కు టక్కర్ ఇవ్వడంతో మృతుని తలకు బలమైన గాయాలు అయి ఈ రోజు ఉదయం 11.00 గంటల సమయంలో మిర్యాలగూడ లోని బాలాజి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించినాడు అని మృతుని భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుంది. అని యస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపినారు. మృతునికి ఒక అమ్మాయి, అబ్బాయి కలరు.

# ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి -ఎంపిపి సునీతకృపయ్య



వేములపల్లి,అక్షితప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలాని సేంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు కార్యక్రమం చేపట్టిందని ఎంపిపి పుట్టల సునీతకృపయ్య అన్నారు. గురువారం మండలకేంద్రమైన వేములపల్లి గ్రామ పంచాయతీ లో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్యవారోత్సవాలు కార్యక్రమాన్ని ఎంపిడిఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అవిరెండ్ల జానయ్య,తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీపీ పుట్టల సునీత-కృపయ్యమాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామాన్ని పరిశుభ్రంగాఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనేఉద్దేశంతో ప్రజాప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.మలేరియా డెంగ్యూ ఇతర వ్యాధులకు కారణమైన దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక్కటే మార్గం అన్నారు. ప్రభుత్వఅధికారులు , పారిశుధ్యకార్మికులతోపాటుగ్రామప్రజలందరుబాధ్యతయుతంగా గ్రామాన్ని పరిశుభ్రంగాఉంచేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసిమురుగు నీటీకాలువలలో పూడికను తొలవించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రావణ్, బిల్ కలెక్టర్ నరేందర్ తోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రతా ప్రమాదాల నివారణ కై యువతలో మార్పు అవగాహణ అవసరం

వరంగల్, అక్షిత బ్యూరో:

రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్, ఆధ్వర్యంలో దేషయిపెట్ సికేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ పై బుధవారం అవగాహణ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. రోడ్ల నిర్మాణంలో లోపాలు బ్లాక్ స్పాట్స్, రోడ్డు సైనేజీల్లో లోపాలు, డ్రైవింగ్ లైసెన్సుల జారీలో లోపాలు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను యధేచ్ఛగా ఉల్లంఘించడం, మితిమీరిన వేగంతో పాటు మద్యం మత్తులో వాహనాలను నడపడం, మొబైల్ డ్రైవింగ్, దృష్టిమరలడంతో పాటు ఏకాగ్రత లోపించడం, అలసట, నిద్ర లేమి దట్టమైన పొగ మంచు లాంటి అననుకూల వాతావరణంలో వాహనాలను నడుపుతుండడం, సరైన నైపుణ్యాలు లేని వారు డ్రైవర్లుగా మారడం లాంటి మానవ తప్పిదాలు, పై కారణాల నేపథ్యం లో 2022 తో పోల్చినప్పుడు గతేడాది రోడ్డు ప్రమాదాలు 11%, మృతుల సంఖ్య 9% క్షతగాత్రుల సంఖ్య 15% పెరగడం బాధాకరం. ఫలితంగా వేలాది కుటుంబాలు చిన్నాభిన్నమై వీధుల పాలౌతున్నాయి. వేల కోట్ల దేశ సంపద ఆవిరైపోతుంది. ఐక్యరాజ్య సమితి ఆదేశాల మేరకు ఇతర ప్రపంచ దేశాల్లో నాలుగు శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గితే మన దేశంలో మాత్రం అవి గణనీయమైన సంఖ్యలో పెరుగుతున్న నేపథ్యం లో ఈ క్రింది చర్యల ను తీసుకోవడం ద్వారా సదరు రోడ్డు ప్రమాదాల ను 2030 వ సంవత్సరం వరకు సగానికి తగ్గించవచ్చు. రహదారి ప్రమాదాల ను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలు. రోడ్ల నిర్మాణంలో లోపాలను తొలగించాలి. బ్లాక్ స్పాట్ల గుర్తింపుతో పాటు వాటిని తొలగించాలి. వాహనాల ఫిట్నెస్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపరాదు, వేగ నియంత్రణ చర్యల్లో భాగంగా స్పీడ్ గన్స్ని ఏర్పాటు చేయాలి. సీట్ బెల్టులు, హెల్మెట్ లు అనివార్యం గా ధరించాలి, మద్యం మత్తులో వాహనాలు నడపరాదు, మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వాహన చోదకులను కఠిన శిక్షలూ, జరిమానాలతో శిక్షించాలి. డ్రైవర్లకు పునశ్చరణ తరగతులను నిర్వహించాలి. ఉత్తమ డ్రైవర్లకు ప్రోత్సాహకాలు అందించాలి. పాఠశాల స్థాయిలోనే రహదారి భద్రతకు సంబంధించిన అంశాలను పాఠ్యప్రణాళికలో చేర్చాలి. ప్రభుత్వేతర సంస్థలతో విస్తృత



స్థాయిలో అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలి. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు రహదారి భద్రతను ఉగ్గుపాలతో రంగరించి అందించాలి. రహదారులపై భద్రత తో కూడిన ప్రయాణంతో నిండు నూరేండ్ల పాటు జీవించండి. చివరిగా రహదారి ప్రమాదాలకు ఆస్కారమే లేని తెలంగాణ నిర్మాణానికి సహకరించాలని కోరారు.సురక్షితమైన, భద్రతతో కూడిన రహదారి ప్రయాణానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలు, శిక్షణా తరగతుల కోసం మమ్ముల్ని సంప్రదించండి. మీ డ్రైవింగ్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు .ఈ సందర్భ ంగా వ్యాసరచచన,వక్తృత్వ పోటీలు నిరహించి విద్యార్థులకు అవగాహణ కల్పించడం తో పాటు ప్రైజులు అందజేశారు.ఈ కార్యక్రమం లో సీకేఎం సంస్థ ప్రతినిధులు జే,విజయపాల్ రెడ్డి ,డా,నీలం సంపత్,కళాశాల ప్రిన్సిపాల్ డా,శశిధర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి,డా,సతీష్,అనిల్ కుమార్, ఎన్ ఎస్ ఎస్,సిబ్బంది విద్యార్థులు,ఉదయ లక్ష్మి,ధర్మయ్య, గంగయ్య, విద్యార్థులు పాలడుగుల నికిత ,సానియా,శృతి, సమ్రిన్,నవీన్,శివాజీ,మణికంఠ సాయి పాల్గొన్నారు.



# ఆన్లైన్ సేవలు మరిచిన పేరూరు మీసేవ సెంటర్

### సొంత పనుల కారణంగా మీసేవ సెంటర్ తెరవని వైనం

### ధర్మవరం గ్రామానికి మంజూరైన మీ సేవను పేరూరులో పెట్టారని ఆరోపణలపై డేటా అందుబాటులో లేదన్న మండల తహసిల్దారు




**అక్షిత న్యూస్ వాజేడు**

మండల కేంద్రమైన వాజేడు లో మీసేవ సెంటర్స్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నాయి కానీ మారుమూల ప్రాంత ప్రజల సౌకర్యార్థం పేరూరులో మీసేవ సెంటర్ ఏర్పాటు చేయడంతో పేరూరు పరిసర ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు మండల కేంద్రానికి వెళ్లే దుస్థితి తప్పిందని ఎంతో సంతోషపడ్డారు కానీ ఆ సంతోషం ఎంతో కాలం నిలవలేదు పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ పేరూరు పరిసరపాలతో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆన్లైన్ సేవలు విస్తృతంగా అందిస్తుంది అనుకుంటే ప్రజలకు సేవ చేయకపోగా వారంలో ఎప్పుడో ఒకసారి నెలలు అడపాదడపా మీసేవ సెంటర్ పనిచేస్తూ ఉండడంతో ప్రజలలొ అసహనం వ్యక్తం అవుతుంది పేరూరు మీసేవ సెంటర్ నడిపిస్తున్న ఆపరేటర్ తన సొంత పనులలో నిమగ్నమై ఎప్పుడో గాని మీసేవ సెంటర్ తెరవకపోవడంతో ప్రజల అవసరాలు తీరకపోగా కూలీనాలి ప్రజలు వందలు వెచ్చిస్తూ మండల కేంద్రానికి ఆన్లైన్ సేవల కోసం పరుగులు పెట్టాల్సిన అవసరం తీసుకువచ్చాడు ప్రజల నుండి ఆరోపణలు ఆ నోట ఈ నోట వర్కింగ్ జర్నలిస్టుల వరకు వెళ్లడంతో గత 15 రోజులకు ముందు వర్కింగ్ జర్నలిస్టుల బృందం మండల తాసిల్దార్ శ్రీనివాసునువివరణ కోరగా మీసేవ సెంటర్ ఆపరేటర్ ని పిలిపించి అడుగుతాను అన్నారు మరో ప్రశ్నగా జర్నలిస్టుల బృందం ధర్మవరం గ్రామానికి మంజూరైన మీసేవను పేరూరు లో నడిపిస్తున్నారు అన్న ప్రశ్నకు తాసిల్దార్ డేటా తమ దగ్గర లేదని జవాబు ఇచ్చారు జర్నలిస్టులు అడిగిన తర్వాత కూడా 15 రోజులు గడుస్తున్నా పేరూరు మీసేవ సెంటర్ కడప నడుస్తుండడంతో పేరూరు పరిసర ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు డిగ్రీలు చదువుకొని ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న యువతకు ఉపాధి కల్పిస్తూ మీసేవ సెంటర్ ని అశ్రద్ధ చేస్తున్న ఆపరేటర్ని తొలగించి ప్రజలకు అందుబాటులో ఉండి ఆన్లైన్ సేవలు విరివిగా అందించే వ్యక్తికి బాధ్యతలు అప్పజెప్పాలని పేరూరు పరిసర ప్రాంత ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ఎన్నికలు...

### లింగంపల్లి మనసాన్పల్లి సాల్వాపూర్ గ్రామాల్లో ఏకగ్రీవ ఎన్నికలు...







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మూడు గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని సమన్వయ కమిటీ అధ్యక్షులు అల్వాల్ ఎల్లయ్య అన్నారు. లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా అన్న బోయిన సత్తయ్య. మన్నాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా గుగ్గిళ్ళ సత్తయ్య. సాల్వపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బత్తిని వెంకటేష్ గౌడ్ లను ఏకగ్రీవంగాని కొన్నట్టు తెలిపారు. అదేవిధంగా యూత్ అధ్యక్షులుగా లింగంపల్లి పుట్ట శ్రీశైలం. మన్నాన్పల్లి సోక్కామ్ బాలకృష్ణ. సాల్వాపూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి. సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్.. ముదిగొండ శ్రీనివాస్.నూకల బాల్రెడ్డి. రామిని మదన్. జిల్లెల్ల దయాకర్ రెడ్డి. బండ కింద హరిబాబు . బంద్దారం క్రాంతి మహిళా అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన . జంగిటి నరేష్. పంబాల రాజేష్ కన్నా. దాచేపల్లి నర్సింగరావు. ఈదులకంటి వెంకట్ రెడ్డి. చెరుకూరి శ్రీనివాస్. కోడూరి మహాత్మాచారి. దాచుపల్లి రాజయ్య. జంగిటి స్వామి. ఆరగొండ పరుశురాములు. చిట్టి మోహన్ రెడ్డి. కంటెం కరుణాకర్. బొడ్డు ఆనందం. తలారి బాల నరసయ్య. సోక్కామ్ నర్సింలు. సందీప్. యాదగిరి. గీస శ్రీనివాస్. గీసా మల్లేశం. బండ కింది బాల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు గోవిందుపై ఫిర్యాదు చేసిన పత్రికా విలేకరులు



**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 7**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీకి చెందిన 'దిశ' రిపోర్టర్ ను బెదిరింపు కాల్ చేసిన బి ఆర్ ఎస్ నాయకుడు గోవింద్ పై బుధవారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదైంది. దిశపత్రిక మేడ్చల్ జిల్లా ప్రతినిధి సమక్షంలో ఫీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మశ్చేందర్ రెడ్డి ,బీఎస్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షడు అంబేద్కర్, పీర్జాదిగూడ సిపిఐ కార్యదర్శి, ఘట్కేసర్ సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఘట్కేసర్ మండల కార్యదర్శి మహేష్, నాయకులు శివ సుమన్ తదితరులు ఘట్కేసర్ సీఐ గోవర్ధనగిరికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా విలేకరులు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారదుల లాంటి వారిని పత్రిక విలేకరులపై దాడులు చేయడం బెదిరింపుల గురి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అన్నోజిగూడ 3/1 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన విషయం తెలిసిందే. కూల్చివేతలకు దిశ పత్రికలో వచ్చిన కథనాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకుడు గోవింద్ దిశ పత్రిక విలేకరిని చంపేస్తానని బెదిరించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ భూముల ఆక్రమణకు ప్రోత్సహించడం ఇంకా తామ ప్రభుత్వం లోనే ఉన్నట్లుగా బ్రమ పడడం సిగ్గుచేటని విమర్శించారు. పత్రికా విలేకరులపై ఎవరు దాడికి పాల్పడిన అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# జర్నలిస్టు నర్సిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీపీ

**చేర్యాల,ఫిబ్రవరి 7 అక్షిత ప్రతినిధి:**


చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ అనుముల నర్సిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనందున, బుధవారం మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్ ఆకునూరు గ్రామానికి చేరుకొని నర్సిరెడ్డి ఆరోగ్య పరిస్థితి విషయాలను తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం, ఆకునూరు గ్రామ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బోయిని రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పాల బాలరాజు, మాజీ ఎంపిటిసి పల్లె కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యకు పాల్పడ్డ బీటెక్ విద్యార్థి

**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 7**

ఘట్కేసర్ మండల్ వెంకటాపురం అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి జ్ఞానేశ్వర్ రెడ్డి ఆత్మహత్యకు బుధవారం ప్రయత్నించాడు. కాలేజీ బిల్డింగ్లోని రెండో అంతస్తు నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని దగ్గర్లో ఉన్న నీలిమ హాస్పిటల్ కు తరలించారు డీన్ శ్రీనివాసరావు వేధింపులే దీనికి కారణమని తెలుస్తోంది. విద్యార్థిది సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలంలోని చందూలాలాల్పూర్గా గుర్తించారు.



# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం పై అవగాహన సదస్సు

ఖమ్మం/అక్షిత బ్యూరో :




సాంప్రదాయ కులవృత్తులను లాభదాయకంగా మార్చడం వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద కులవృత్తి చేతివృత్తి కళాకారుల సంక్షేమానికై అమలు చేస్తున్న పథకాన్ని లబ్ధిదారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కె.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం నగరం టిటిడిసి సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.వడ్రంగి కమ్మరి కుమ్మరి మంగళి రజక వడ్డెర ఔసలి కంసాలి దర్జీ వంటి చేతివృత్తుల పై ఆధారపడి జీవించేవారంతా ఈ పథకం ఆర్థికసాయానికి అర్హులన్నారు. ఆధార్ కార్డు బ్యాంకు పాస్ బుక్ రేషన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో సీఎస్సీ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.అవగాహన సదస్సులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి జ్యోతి పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్దిదారునికి మొదటి విడతలో రూ.లక్ష రూపాయలు రుణం మంజూరు ఉంటుందని నిర్ణీత వ్యవధిలో చెల్లించిన వారికి తిరిగి రూ.2 లక్షల రూపాయలు రుణం అందించడం జరుగుతుందన్నారు.మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ బాలానగర్ డిఎఫ్‌ఓ శివ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం యొక్క ప్రాముఖ్యత మరియు పథకం యొక్క ప్రయోజనాలను పొందేందుకు లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే విధానం గురించి చేతి వృతిదారులకు కళాకారులకు అవగాహన కల్పించడం కార్యక్రమంయొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.సమావేశం అనంతరం సదస్సులో పాల్గొన్నవారి సందేహాలను సంబంధిత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి 400 మంది కళాకారులు హాజరయ్యారుఅసిస్టెంట్ డైరెక్టర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ .కె. శివ రామ ప్రసాద్ పథకంపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు.స్కీమ్‌లో నమోదు చేసుకోవడానికి దశలవారీ విధానాన్ని వివరించారు.ఈ సమావేశంలో ఎస్సీకార్పొరేషన్ ఈడి నవీన్ ఎల్‌డిఎం శ్రీనివాస రెడ్డి కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ వెంగమ్మ మున్సిపల్ అధికారి సుజాత బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ వి 2024 క్యాలెండరు ను ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ....



జనగామ ,అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్ హాల్ లో బుధవారం మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్, జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగదరాజు చందు రూపొందించిన 2024 సం.నూతన క్యాలెండరును ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి గారు, మాజీ ప్రభుత్వ విప్పు వెంకటేశ్వర్లు, ఇతర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# బి ఆర్ఎస్ నేత బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 7

ప్రఖ్యాతగాంచిన ఉస్మానియా యూనివర్సిటీలో చదివి, యువ నాయకుడిగా చలామణి అయిన బి ఆర్ఎస్ నేత బాల్క సుమన్ సమాజానికి చీడపురుగు లాంటి వాడని ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్ అన్నారు ఘట్కేసర్ మున్సిపాలిటీలోని బుధవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్.

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

బుధవారం రోజు శేరిలింగంపల్లి జోనల్ సర్కిల్ కార్యాలయం నందు ఎమ్మెల్యే గాంధీ , జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ , డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో జీహెచ్ఎంసీ అధికారులు, సహచర కార్పొరేటర్లతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొనటం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో కొండాపూర్ డివిజన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల గూర్చి, అలాగే పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనుల గూర్చి, దశల వారీగా చెయ్యవలసిన కార్యక్రమాల గూర్చి చర్చించటం జరిగింది. ముఖ్యంగా గతంలో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభం కానీ పనులను వెంటనే ప్రారంభించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ ని, జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ , డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి లకు లిఖిత పూర్వకంగా లేఖ రాసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కోరటం జరిగింది. అభివృద్ధి పనుల కొరకు తగిన నిధులను కేటాయించి, తక్షణమే విడుదల చేసి, పనులను త్వరితగతిన పూర్తి అయ్యేట్లు చూడాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ కోరారు. నూతన వీధి లైట్ల కొరత, మెయింటనెన్స్ చేసే సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, తగిన విధంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకొవాలని అన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలకు కట్టుబడి ఉంది

-బిఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గరపెట్టుకోవాలి

-అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోం

-ఇకనైనా బూతుల సంస్క్రుతి మార్చుకోండి

-బిఆర్ఎస్ నేతలపై మహమ్మద్ జావేద్ ఫైర్

ఖమ్మం/అక్షిత బ్యూరో :




కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ప్రకటించిన విధంగా 6 గ్యారంటీల అమలకు కట్టుబడి ఉందని ఓటమిపాలైన టిఆర్ఎస్ నాయకులు అసహనానికి లోనై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల తీరుపై ఫైర్ అయ్యారు.ఓటమిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రిపై నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని సోనియమ్మ అప్పగిస్తే ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి ఖాళీ ఖజానా అప్పగించారని విమర్శించారు. ఓటమిపాలైన బిఆర్ఎస్ నాయకులను ప్రజల ఎవరు పట్టించుకోకపోవడంతో బూతుల పురాణం మొదలుపెట్టి పబ్లిసిటీ అవ్వాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వ్యక్తిపై చెప్పుతీసి చూపించడం బిఆర్ఎస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు.ఇలాంటి అజ్ఞానుల చేతిలోన పదేండ్ల తెలంగాణలో పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.యథా రాజా తథా ప్రజా అన్నట్టు రాజు మంచిగా మాట్లాడితే సైనికులు మంచిగా మాట్లాడుతారు కానీ రాష్ట్రంలో బూతుల పురాణం మొదలు పెట్టింది బీఆర్ఎస్ అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే ఆరుగారెంటీలు అమలకు శ్రీకారం చుట్టిందని, రెండు గ్యారెంటీలకు కసరత్తు ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్న ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీ నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లోను కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలవబోతుందని జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లోను బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా నోచుకోదని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకోని మాట్లాడాలని హెచ్చరించారు. 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ మంచి చేసి ఉంటే ప్రజలు గెలిపించే వారని ప్రజాతీర్పును గౌరవించకుండా అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లాకవత్ సైదులు రఫీదా-ముస్తఫా పల్లెబోయిన భారతీ చంద్రం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ రబ్బానీ మైనారిటీ జిల్లా అద్యక్షులు హుస్సేన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అద్యక్షులు కొంటెముక్కుల నాగేశ్వరరావు కోటేరు నర్సిరెడ్డి ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు దేవత్ శంకర్ నాయక్ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు గడ్డి కొప్పుల ఆనందరావు గజ్జీ సూరిబాబు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ ఎన్ యస్ యూఐ నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ డివిజన్ అద్యక్షులు శ్రీ శైలం తది తరులు పాల్గొన్నారు.

# జనగామ అంటే కెసిఆర్‌కు ఎంతో ప్రేమ....



## అనేక ఉద్యమాలు చేసిన ప్రాంతం

## –మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అప్పుడు మీ భరతం పడతాం....

## ఈ ఓటమి కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే...

## మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు....!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్డున ఉన్న ఉషోదయ ఫంక్షన్ హల్ లో పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి మాజీ శాశనసభ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ జనగామ శాశనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి లు హాజరైయ్యారు... మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు... కెసిఆర్ కి జనగామ అంటే ఎంతో గౌరవం ప్రేమ..ఏ అంశం ప్రస్తావనకు వచ్చినా జనగామ, నర్మెట్ట, బచ్చన్నపేట, చేర్యాల గురించే ప్రస్తావిస్తారు.జనగామ గడ్డ మీద మోసాల గురించి గ్రామాలలో చేర్చ పెట్టాలి...రైతు బంధు ఇవ్వొద్దని ఎలక్షన్ కమిషన్ కి కంప్లైంట్ ఇచ్చి ఆపిపిచ్చిండు..గెలిచిన తరువాత రైతు బంధు ఇవ్వడం లేదు..కరోనా కష్టకాలం లో కూడా రైతు బంధు ఇచ్చినం..ఇప్పుడు అడిగితే రైతుభందు ఆపి ఉద్యోగులకు జీతాలు వేసినమని అంటున్నాడు..అటు జీతాలు రాలే ఇటు రైతు బంధు రాలే...కాంగ్రెస్ నాయకులకు వ్యాంగ్యం తప్ప వ్యవహారం తెలవదు. ప్రగతి భవన్ కట్టిస్తే అందులో బంగారు బాత్రూంలు కట్టించుకున్నారని అబ్బద్దపు ప్రచారాలు చేసిండు..ఇప్పుడు బట్టి అందులోనే ఉన్నాడు.. ఆయనను అడుగు అందులో ఎన్ని బంగారు బాత్రూంలు ఉన్నాయో..?అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగభృతి హామీ మేము ఇవ్వలేదని అబ్బదలు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను 4 మోసాలు చేసింది.రైతు బంధు, రుణ మాఫీ, 24 గంటల ఉచిత కరెంటు, వడ్లకు 500 బోనస్ ఇస్తామన్న హామీలు తప్పారు..ఇప్పుడు కరెంటు 14 గంటలు కూడా వస్తలేదు..ప్రమాణ స్వీకారం 2 రోజుల ముందే చేస్తివి..హామీలేమో ఇంకా ఇవ్వలేదు..500 రూపాయలు బోనస్ ఇచ్చి వడ్లు కొంటేనే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారు.

మహిళలకు మహాలక్ష్మి పథకం అన్నాడు ఇచ్చిండా..

–కర్ణాటక లో కూడా 6 గ్యారంటీలు ఇస్తామని హామీ ఇచుంద్రు..ఇన్ని నెలలు అయితున్న ఇస్తలేరు..అక్కడ ప్రజలు ధర్నాలు చేస్తున్నారు..రైతు బంధు అడిగితే చెప్పు తో కొడుతా అని కొందరు అంటున్నారు..రేవంత్ రెడ్డి మాటలు రాష్ట్రం పరువు తీసేలా ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీ కి దమ్ముంటే 40 ఎంపి సీట్లు గెలవండని ఇండియా కూటమి నుండి బయటకు వచ్చిన మమతా బెనర్జీ సవాల్ విసిరింది.కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు..సచ్చేది లేదు.కాంగ్రెస్ పార్టీ మెడలు వంచలంటే రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి..రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం కాదు కదా ఆ పార్టీకి ప్రధాన ప్రతిపక్షం కూడా



హ్యాట్రిక్ విజయం అందించిన ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు.

ప్రజలు అన్ని గమనిస్తున్నారు..మంచి రోజులు వస్తాయి.. బీఆర్ఎస్ కు ఉద్యమాలు, నిర్భంధాలు కొత్త కాదు..అధికార మైనా ప్రతిపక్షమైన మనది ప్రజల పక్షం..అనేక ఉద్యమాలు చేసిన గడ్డ జనగామ..ఇవ్వాళా కాంగ్రెస్ పార్టీ నోరు పెద్దగా చేసుకొని మాట్లాడుతున్నారు..వాల్ల మోకానికి నీళ్లన్నా ఇచ్చింద్రా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి 100 రోజుల్లోనే 420 హామీలు ఇస్తామని చెప్పిండు..ఇప్పుడు కోన నాలికకు మందేస్తే ఉన్న నాళిక ఉసి పోయినట్టు మాట్లాడుతున్నాడు...కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వచ్చే అవకాశం లేదు.బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ కేసులతో ఇబ్బంది పెడుతున్నారు..మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అప్పుడు మీ భరతం పడతాం.ఈ ఓటమి కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే.కాళేశ్వరం మీద ఎన్నో అసత్యాలు చెప్తున్నారు..ఒక చిన్న సమస్య ఉంటే వెతికి పరిష్కరించి నీళ్లు అందించండి..దాన్ని రాజకీయం చెయ్యొద్దు.

ఇచ్చిన హామీలు నెరవేర్చే పనిలో ఉండండి..అనవసరం రాజాకీయాలకు పోవద్దు.మనమంతా ఒక కుటుంబం లాగా పని చేద్దాం...

# మన బతుకుల గురించి ఆలోచించిన త్యాగమూర్తి మాతా రమాబాయి..

## రాపోలు నవీన్ కుమార్



**గరిడేపల్లి అక్షిత న్యూస్**

స్థానిక గరిడేపల్లి మండల కేంద్రం నందు రమాబాయ్ జయంతి వేడుకలు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఎస్పి హుజుర్నగర్ నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ తాను ఒక పూట తిని, మరో పూట పస్తులుండి, డబ్బులు కూడా పెట్టి అంబేద్కర్ పై చదువుల కోసం ఇచ్చి మనం పుట్టకన్న ముందే మన బతుకుల గురించి ఆలోచించిన త్యాగమూర్తి మాతా రమాబాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీ పెరేడ్ లో డప్పు వాయించి మన హుజుర్నగర్ నియోజకవర్గ పేరును దేశంఅంతా వినిపించేలా చేసిన మహిళలకు పేరూపొగు కల్పనా, అమరవరపు అనురాధ,చిలక సంధ్య,నన్నెపంగ రమణ వీరి మాస్టర్ అమరవరపు సతీష్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపంగ ఉపేందర్, నియోజకవర్గ మాజీ ఇంచార్జి కొండమిది నర్సింహా రావ్, నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,తకెళ్ళ నాగార్జున, పొట్టేపోగు సతీష్, కొత్తపల్లి రవి, చిన్న అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఆకునూరులో స్వయం పరిపాలన దినోత్సవం

**చేర్యాల,ఫిబ్రవరి 7 అక్షిత ప్రతినిధి :**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు బుధవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వారిలో డీఈఓగా డి.విశాల్, పాఠశాల హెచ్ ఎం గా పి.శ్రావ్య, సీఆర్పీలుగా అందె అశ్వంత్, పి.కృతిక, మరియు ఉపాధ్యాయులుగా పి.నవ్య, ఎ.సాత్విక, బి.రజిత, బి.రక్షిత, కే.వర్షిత, ఎస్.మైతిలి, డి.సౌమ్య, ఎస్.జ్యోత్స్న, కే.వరుణ్, కే.లక్ష్మణ్ లు ఉన్నారు. వారిని పాఠశాల హెచ్‌ఎం మరియు ఉపాధ్యాయులు అభినందించారు.



# ఈత వనం ధ్వంసం చేసిన వారిపై చర్యలేవి





**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

సోలిపురం గాంధీ చెరువు శిఖంలో ఉన్న ఈత వనాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకునేలా చేయాలని స్థానిక రైతులు మరియు గౌడ సంఘం నాయకులు గగ్గోలు పెడుతున్నారు మండల పరిధిలోని సోలిపురం గ్రామం చెరువు అలుగు భాగంలో ఉన్నటువంటి ఈత వనాలను పూర్తిస్థాయిలో కొట్టివేసి సాగు చేస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ప్రభుత్వ భూమిలో ఉన్న ఈత వనాలను కాపాడే విధంగా రెవెన్యూ అధికారులు మరియు చెరువు కావడంతో ఐబి అధికారులు ఈత వనాలను కాపాడే విధంగా చర్యలు తీసుకొని వాటిని విగట జీవులుగా చేసిన వారిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వ అధికారులు మరియు ఆప్కారి అటవీ మరియు నీటి సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనుల పరిశీలన....!

**- ప్రతి ఒక్కరూ పరిశుభ్రతలో బాధ్యతాయుతంగా మెలగాలి.....!!**

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ ఐఏఎస్.....!!!**








**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, 7 నుంచి 15 వరకు జరిగే గ్రామీణ ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాలకుర్తి మండలం, గూడూరు గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ పనులను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వేసవి కాలం దృష్ట్యా తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాచరణ రూపొందించాలన్నారు. పైప్ లైన్ లీకేజీలు, ఇతర లోపాలు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మరమ్మతులు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంటథామాలను తనిఖీ చేసి చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. అనంతరం కొడకండ్ల గ్రామ పంచాయతీలో జరిగే గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. గృహాల్లో, పాఠశాలలు, కళాశాలలు పరిశుభ్రత పాటించాలన్నారు. అందరూ బాధ్యతాయుతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో అందరూ చెత్తను బయట వేయకుండా పంచాయతీ ట్రాక్టర్ లో మాత్రమే వేయాలన్నారు. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగు నీరు వంటి వాటిలో ఎదురయ్యే సమస్యలను గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మొగులప్ప, పాలకుర్తి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అశోక్, కొడకండ్ల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపీడీఓ సూరి, పాల్గొన్నారు.

# నిద్రావస్థలో పొడుగోడు జి.పి సిబ్బంది

**బీసీ నాయకుడు ధనుంజయ నాయుడు ఎద్దేవా**

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారని... కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు జాతీయ నాయకుల విగ్రహాల మసుగులు తొలగించకపోవడం శోచనీయమని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎద్దేవా చేశారు. ఆయన పొనుగోడు లోని కి ఒక జాతీయ నాయకుడికి ఉన్న ముసుగులు తొలగించకపోవడాన్ని చూసి.. తక్షణమే గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి గ్రామంలో ఉన్న అన్ని పార్టీల దిమ్మెలు అన్ని రాజకీయ పార్టీల జాతీయ నాయకుల విగ్రహాలపై ఉన్న ముసుగులు తొలగించాలని ఆయన కోరారు. గత పాలకవర్గం ఆ పని చేయలేకపోయిందని, కనీసం ఇప్పుడు బాధ్యత తీసుకున్న స్పెషల్ ఆఫీసర్లైన ఆ పనిని చేయాలని స్థానికంగా ఉన్న చైతన్యవంతమైన యువత స్పెషల్ ఆఫీసర్లతో సక్రమంగా పనిచేయించాలని సాధ్యమైనంత తొందరలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలంటే వార్డు మెంబర్ మొదలుకొని పంచాయతీ సర్పంచ్ వరకు పాలకవర్గం ఉంటేనే ప్రజలకు వెసులుబాటుగా ఉంటుందని విషయాన్ని ప్రభుత్వం గుర్తుతెరగాలని ఆయన కోరారు. ఆయన వెంట బీసీ నాయకులు యల్లబోయిన సింహాద్రి, చిలక రాజు శ్రీను ఉన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్..మిర్యాల రవి నేత

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**



మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మిరియాల రవి నేత డిమాండ్ చేశారు బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసరత్తులకు డాక్టర్లు సమయానికి అనుకూలంగా రాకపోవడం తో పాటు హాస్పిటల్లో ఉన్నటువంటి పరికరాలు కరెంటు ఫ్యాన్లు కనీసం స్విచులు లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి పరిస్థితుల్లో మండల కేంద్రంలోని రోగులకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకుండా రోగులు మాత్రలు వేసుకొని తాగడానికి నీళ్ల లేకపోవడంతో రోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా అధికారులు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫిబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా జరుగు ర్యాలీ, రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

ఫిబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా జరుగు ర్యాలీ రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. బుధవారం రోజు యం.ఏ నగర్ లో జరిగిన యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వనం సుధాకర్ కామ్రేడ్ తాంద్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం కరపత్రాన్ని విడుదలచేసి మాట్లాడుతూ.. బడుగు,బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బహుజనుల బంధువు,పేదల పెన్నిధి తాంద్రకుమార్ అని అన్నారు. ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల కామ్రేడ్ తాంద్ర కుమార్ భారీ స్థూపం నుండి యం.ఏ నగర్ వరకు ర్యాలీ,అనంతరం యంసిపిఐ(యు) కార్యాలయం వద్ద కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద,పాసిస్ట్ వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ రాష్ట్ర సదస్సు జరుపుతున్నామని, ఈ కార్యక్రమానికి యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్, పొలిట్ బ్యూరో సభ్యుడు కాటం నాగభూషణం,వల్లపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,రాష్ట్ర నాయకులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులను హజరు పరుస్తూ పెద్దఎత్తున కార్యక్రమాన్ని జరుపుతున్నామని తెలియజేశారు. కామ్రేడ్ తాంద్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు యార్లగడ్డ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కుంభం సుకన్య, వి.తుకారాం నాయక్,గాదె మల్లేష్,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడం అనీల్ కుమార్,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ నాయకులు తాంద్ర కళావతి,అంగడి పుష్ప,ఇ. దశరథ్ నాయక్,,కర్ర దానయ్య, పల్లె మురళి,దేవనూరి లక్ష్మి,బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరేళ్ల విఠలాచార్య గారిని సన్మానించిన ఆర్టీఐ రక్షక్ టీం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కూరేళ్ల విఠలాచార్య ని ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్, సంస్థ సభ్యులు ఆచార్య కూరేళ్ల గ్రంథాలయం నందు సన్మానించడం జరిగింది. ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ గురువులు కూరేళ్ల విఠలాచార్య మా సొంత గ్రామం కావడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. తెలుగు రచయిత, విశ్రాంత ఉపన్యాసకులు, సామాజిక వేత్త, ఆచార్య కూరేళ్ల గ్రంథాలయ స్థాపకుడు సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు సాగిస్తున్నాడు. కవిగా 22 పుస్తకాలను వెలువరించిన విఠలాచార్య, పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామంలోని తన గృహంలో సుమారు రెండు లక్షల గ్రంథాలతో గ్రంథాలయం ఏర్పాటు చేశాడు. కలలను నిజం చేసుకోవడానికి వయస్సు అడ్డుకాదని 86 సంవత్సరాల కూరేళ్ల విఠలాచార్య మనందరికీ ఆదర్శం అన్నారు. ఇప్పుడున్న యువత విఠలాచార్య ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ సభ్యులు రోశనగరి యాదయ్య, కళ్లెం ధర్మనీల, కోట సుధాకర్, కొండ మల్లేశం, లవణం ఉపేందర్, సిరా మహేష్, గంధమల్ల శ్రీనివాస్ , రవి, రమేష్, శ్రీకాంత్ ,ఆవనగంటి స్వామి, తాటిపాముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయిలు క్యాలెండరును ఆవిష్కరించిన న్యాయవాదులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆలిండియా లాయర్స్ యూనియన్ మిర్యాలగూడ కమిటీ మిర్యాలగూడ కోర్టు సముదాయంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ (అయిలు) చేసిన కార్యక్రమాలను, బుక్, కోర్ట్ పనిదినాల క్యాలెండర్లను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె.వెంకన్న .ఎం.మల్లేష్, లాయర్స్ యూనియన్ అధ్యక్షులు పరమేష్, పూసపాటి, రవి, వేణుగోపాల్, నాగేంద్ర, ఎం.రాములు, డి.రాములు ,మస్తాన్, రాజశేఖర్, ఆర్.సైదులు, భవాని, మౌనిక, అస్మా, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పల్లెల పరిశుభ్రతకు కృషి

**బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు తలకొప్పుల**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం వారంపాటు ప్రతి గ్రామంలో పారిశుద్ధ వారోత్సవాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో జరిగిన పరిశుభ్రత వారోత్సవాల్లో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత ఉంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని గ్రామాల్లో పరిశుభ్రత చాలా అవసరమని ,అధికారులు ప్రజల సహకారంతో గ్రామంలో పరిశుద్ధంగా ఉంచాలన్నారు. డ్రైనేజీలు శుభ్రంగా తీసి దోమలు రాకుండా బ్లీచింగ్ చేయాలని, ప్రజలకు సీజనల్ జ్వరాలు రావడానికి ముఖ్య కారణం పరిశుభ్రత లేకపోవడమన్నారు.ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ముఖ్యంగా వేసవిలో మంచినీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, మాజీ వార్డ్ సభ్యులు బడేటి నాగరాజు, అంగన్వాడీ టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ, ఆశా వర్కర్ వైఎస్ సైదమ్మ, విబికే మంజుల పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల ఎఫ్ ఎల్ సి

**జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**



బుధవారం నాడు, కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో కొనసాగుతోన్న ఈవీఎం యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్ సి) ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎఫ్ఎల్ సీ నిర్వహిస్తున్న ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులతో ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియలో (874) బ్యాలెట్ యూనిట్లు, (584) కంట్రోల్ యూనిట్లు, (861) వీవీ ప్యాట్లను అధికారులు, సాంకేతిక నిపుణులు తనిఖీ చేస్తున్నారు. ఈ మొదటి దశ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న జరిగే కార్మికుల సమ్మె

**గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి**

**ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు కోరారు. మిర్యాలగూడ పట్టణం ఈదులగూడలో గురువారం సమ్మె, బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా దేశ సంపదను, వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు అమ్మేస్తున్నారని విమర్శించారు. మూడో దఫా అధికారంలోకి రావడానికి అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట , అక్షింతలు పంపిణీ పేరుతో ప్రజల ను పక్కదారి పట్టించడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని, పదేళ్ల కాలంలో మోడీ దుష్టపాలనను గుర్తించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధిక ధరలు నియంత్రించలేకపోవడం, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ,నిత్యవసర సరుకుల ధరలు పెరగడం, నిరుద్యోగం పెరగడం, ఆకలి చావులు, పేదరికం పెరగడం, కరోనా లాక్డౌన్ కాలంలో పేదలను అదుకోకుండా మోడీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను కంపెనీల యాజమాన్యాల అనుకూలంగా తేవడం, వ్యవసాయ రంగంలో కార్పొరేటర్ శక్తులకు అనుమతి ఇవ్వడానికి మూడు రైతు చట్టాలను రూపొందించడం, ఈ దేశ ప్రజలకు పెద్ద ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ, రైతు మద్దతు ధర చట్టాలలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కనీస వేతనాలు అమలు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థితి దేశంలో నెలకొందని అన్నారు. పదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం దేశాన్ని లూటీ చేసిందని దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు కలిసి పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, నాయకులు జానపాటి శంకర్, దాసరి నర్సింహా, రావుల వీరేశ్, విశాఖ వెంకన్న, నాయుడు, ప్రభాకర్, సురేష్, రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పెంపుడు కుక్క బాల్కసుమన్

**- బానిస కుక్క బాల్క సుమన్**

**- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో బీఆర్ఎస్ చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సంధర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని బాల్క సుమన్ కెసిఆర్ కాళ్ల దగ్గర చెప్పులు మోసే ఓ పనికిమాలిన కుక్క అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి నీది కాదు బిడ్డ అని అన్నారు.బాల్క సుమన్ ముఖ్యమంత్రికి వెంటనే క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో ఉరికిచ్చి ఉరికిచ్చి కొడతాం అని తెలిపారు. తెలంగాణ సంపదను అంతా దోచుకుని ఫామ్ హౌస్ లోని నేలమాలిగల్లో దాచి పెట్టిన కేసీఆర్ భరతం త్వరలోనే పడతాం బిడ్డ అని తెలిపారు. అరె ఓ రండ బాల్క సుమన్ మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కను సైగా చేస్తే చాలు నిన్ను పాతాళానికి తొక్కడం ఖాయం అన్నారు. నువ్వు కేసీఆర్ కేటీఆర్ సంకనాకి ఎన్ని కుంభకోణాలు చేశావో అన్ని బయటపెడతామన్నారు. త్వరలోనే తెలంగాణాలో నువ్వు ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామన్నారు. కెసిఆర్ చెప్పులు మోసే కుక్క.నువ్వు చూపించిన చెప్పు తోటే నిన్ను కొడతాం రా బద్మాష్ ఖబర్దార్ అని హెచ్చరించారు. వెంటనే మా నాయకుడు రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఇప్పటి కైనా నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు లేదంటే నిన్ను రాష్టంలో ఎక్కడ నిన్ను తిరగనియ్యమని హెచ్చరించారు.

